విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

శుక్రవారం 09 ఆగస్టు 2024 | 8 పేజీలు

ఆతిథ్య రంగం అభివృద్ధితో...

ఉపాధి అవకాశాలు

– తిరుపతి కలెక్టర్ వెంకటేశ్వర్

విశాలాంధ్ర – తిరుపతి సిటీ: ఆధ్యాత్మిక నగరం తిరుపతిలో నిర్మించనున్న ఒబెరాయ్ హెూటల్‌కు కేటాయించిన స్థలాన్ని కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్, సంబంధిత రెవెన్యూ, పర్యాటక శాఖ అధికారులు పరిశీలించారు. పర్యాటక కార్పొరేషన్ ట్రాన్స్‌పోర్ట్ కార్యాలయం సమీపంలోని దేవ్ లోక్ వద్ద ఒబెరాయ్ హెూటల్ గత ప్రభుత్వం 20 ఎకరాల స్థలం కేటాయించిన సంగతి తెలిసిందే. ఆ స్థలాన్ని సంబంధిత రెవెన్యూ, పర్యాటక శాఖ అధికారులతో కలిసి కలెక్టర్ గురువారం ఉదయం పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. తిరుపతి జిల్లాలో తిరుమల ఏడు కొండల స్వామి వారు, జ్ఞాన ప్రసూనాంబా సమేత శ్రీ కాళహస్తీశ్వర స్వామి ఆలయం, ప్రముఖ పుణ్యక్షేత్రాలు ఉన్నాయని అన్నారు.

2

పీఎం విశ్వకర్మ యోజన లబ్ధిదారులు

రిజిస్ట్రేషన్ చేసుకోండి : కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు : పిఎం విశ్వకర్మ యోజన ద్వారా లబ్ధిపొందేందుకు గ్రామ వార్డ్ సచివాలయం సి. యస్. సి సెంటర్ నందు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గురువారం ఒక ప్రకటన లో తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవలే పీఎం విశ్వకర్మ యోజన ప్రారంభించిందని, కేవలం 5 శాతం వడ్డీకే రూ.3 లక్షల వరకు లోన్ అందించే ఈ పథకం 2023 సెప్టెంబర్ 17న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారని, ఈ స్కీమ్ ద్వారా లబ్ది పొందేందుకు ఏ వృత్తుల వారు అర్హులు, ఎలా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. సంప్రదాయ చేతి వృత్తుల వారి కోసం కేంద్ర ప్రభుత్వం ఇటీవలే పీఎం విశ్వకర్మ యోజన అందుబాటులోకి తీసుకొచ్చిందని, సంప్రదాయ వృత్తులు చేసే, చేతి వృత్తుల్లో పని చేసే వెనుకబడిన వర్గాల కోసం పీఎం విశ్వకర్మ స్కీమ్ పేరిట రూ.15 వేల కోట్ల రూపాయలు కేటాయించారన్నారు. ఈ స్కీమ్ 2023-24 నుంచి 2027-28 వరకు అయిదేళ్ల పాటు అమలులో ఉంటుందని అన్నారు. గురు- శిష్య వారసత్వ పరంపరను ప్రోత్సహించి, సంప్రదాయ పని ముట్లను, చేతులను ఉపయోగించి పని చేసే కళాకారుల కుటుంబ ఆధారిత వృత్తులను బలోపేతం చేయడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశంగా ప్రభుత్వం తెలిపిందన్నారు. చేతి పనుల వారు, కళాకారులు చేసే ఉత్పత్తుల నాణ్యతను పెంచడం, వారిని దేశీయ, గ్లోబల్ మార్కెట్‌తో అనుసంధానించడం ఈ స్కీమ్ వెనుకున్న మరో ముఖ్య ఉద్దేమని ప్రకటించిందన్నారు. ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన ద్వారా కళాకారులు, చేనేత కార్మికులకు పీఎం విశ్వకర్మ సర్టిఫికెట్‌తో పాటు గుర్తింపు కార్డును అందిస్తారని,

2

నిరంతరాయ విద్యుత్తు సరఫరానే లక్ష్యం

- విద్యుత్ ప్రమాదాల నివారణపై విస్తృత అవగాహన
- ట్రాన్స్ ఫార్మర్ల ఫెయిల్యూర్స్ ను తగ్గించండి
- విద్యుత్తు బకాయిలను వసూలు చేయండి
- ఎపిఎస్పిడిసిఎల్ మొబైల్ యాప్ పై అవగాహన పెంపొందించండి
- సమీక్షా సమావేశంలో సిఎండి కె. సంతోష రావు

విశాలాంధ్ర - తిరుపతి : విద్యుత్ వినియోగదారులకు నిరంతరాయ విద్యుత్తును సరఫరా చేయాలనే లక్ష్యంతో అధికారులు విధులు నిర్వహించాలని ఎపిఎస్పిడిసిఎల్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోషరావు కోరారు. తిరుపతిలోని ఎపిఎస్పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో గురువారం సంస్థ అధికారులతో ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి కె. సంతోష రావు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు అధికారులు, సిబ్బంది మెరుగైన సేవలను అందించాలన్నారు. విద్యుత్ అంతరా యా లపై సర్కిల్, డివిజన్, సబ్-డివిజన్, సెక్షన్ స్థాయిల్లో సంబం ధిత అధికారులు నిరంతరం సమీక్షిస్తూ, వాటిని పూర్తిస్థాయిలో నిరోధించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వినియోగదా రులకు సేవలందించడంలో అలసత్వాన్ని దరిచేరనీయవద్దని హెచ్చరించారు.సంస్థ పరిధిలో విద్యుత్ ప్రమాదాల నివారణకు విని యోగదారుల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం వుందన్నారు. విద్యుత్ లైన్లు, ట్రాన్స్ ఫార్మర్లకు దూరంగా వుండాలని,

2లో



అడవి కాదురో... ఇది ఊరే

అభివృద్ధికి ఆమడ దూరంగా నేతాజి నగర్

50 ఏళ్లుగా మారని ఎస్సీ కాలనీ రూపు రేఖలు - పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర – దొరవారిసత్రం : ఇది అడవి కాదురో ఊరే. ఈ ఊరులో ఒక్కరు ఇద్దరు కాదు సుమారు 300 మంది జనాభా ఉంటారు. ఈ ఊరు కూడా ఎక్కడో మారుమూల ప్రాంతంలో ఉన్నదనుకుంటే సరేలే అనొచ్చు. కానీ మండలంలోని నడిబోడ్డున ఉన్న గ్రామం. మరోవైపు చెన్నై-కోల్‌కతా రహదారికి ఆనుకొని ఉన్న గ్రామం. ఈ గ్రామం ఏ పాపం చేసుకుందో గాని అభివృద్ధిలో చూస్తే ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉంది. కంప్యూటర్ యుగానికి మానవుడు వచ్చినప్పటికీ ఈ దళితవాడలోని ప్రజలకు కష్టాలు మాత్రం తప్పడంలేదు. గత 50 ఏళ్లుగా ప్రభుత్వాలు, అధికారులు మారుతున్నా ఎస్సీ కాలనీ రూపురేఖలు మాత్రం మారడం లేదు. ఊరంతా దట్టమైన ముళ్ల చెట్లు, రాకపోకలకు ఎలాంటి రోడ్లు లేవు. దీనికి తోడు ఎటుచూసినా అటవీ ప్రాంతాన్ని తలపించేలా ఉన్న ఈ గ్రామంలో కనీస మౌళిక వసతులు కరువై ప్రజలు తిప్పలు పడుతున్నారు. దీనికి తోడు రాత్రి వేళల్లో ఇళ్ల నుండి బయటకు రావాలంటే ఏ విష పురుగు కాటుకి గురై ప్రాణాలు బలవుతాయో తెలియక ప్రజలు ప్రాణాలను గుప్పట్లో పెట్టుకుని బ్రతుకుతున్నారు.

తరువాయి 2లో

ప్రపంచం గర్వించదగ్గ స్థాయిలో

భారత అంతరిక్ష పరిశోధన

– ఇస్రో చైర్మన్ సోమనాథ్

విశాలాంధ్ర - చంద్రగిరి: ప్రపంచం గర్వించదగ్గ స్థాయిలో భారత అంతరిక్ష పరిశోధన ఎదిగిందని ఇస్రో చైర్మన్ సోమనాథ్ తెలిపారు. మోహన్ బాబు విశ్వవిద్యాలయంలో ప్రతిష్టాత్మక జాతీయ అంతరిక్ష దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంకా ఎంతో సాధించాల్సి ఉందని అబ్దుల్ కలాం మాధవ నాయక్ మొదలైన శాస్త్రవేత్తలను స్ఫూర్తిగా తీసుకొని తాను పరిశోధనలు చేశానన్నారు. ఆఫ్రికా పర్యటనలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బిగ్ సమ్మెట కార్యక్రమంలో పాల్గొనగా ఒక హీరోగా ఆయన స్థాయి ఎదిగింది అన్నారు. చంద్రయాన్ విజయవంతం కావడంతో మోడీ హీరోయిన్ మరింత పెరిగిందని సోమనాథ్ తెలియచే శారు. అమెరికా నుండి ఆస్ట్రేలియా రావడానికి విమాన లో 30 గంటలు సమ యం పడుతుందని అదే రాకెట్లో 30 నిమిషాల్లో

2లో

ఉపాధి అవకాశాలు

(మొదటి పేజీ తరువాయి) తూపిలి పాలెం బీచ్, ఇరకం దీవులు, తలకోన తదితర అద్భుతమైన పర్యాటక ప్రదేశాలు ఉన్నాయని చెప్పారు. పర్యాటకంతో ఉపాధి తిరుపతి జిల్లా వైద్య హబ్‌గా, ఉన్నత విద్యా సంస్థలతో విద్యా హబ్‌గా, పారిశ్రామిక సెజ్‌లతో పరిశ్రమల హబ్‌గా విరాజిల్లుతోందని కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్ అన్నారు. రైలు, రోడ్డు, విమానాశ్రయ సదుపాయాలు కలిగి ఆతిథ్య రంగ అభివృద్ధికి అనేక అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ప్రతి రోజూ ప్రపంచ నలుమూలల నుంచి తిరుపతి జిల్లాలో సుమారు 75 వేల నుంచి లక్ష మంది దాకా పర్యాటకులు, విద్యార్థులు, ప్రజలు వస్తుంటారని అన్నారు. ఈ నేపథ్యంలో ఒబెరాయ్ వంటి సెవెన్ స్టార్, హయత్ వంటి ప్రముఖ హోటళ్లు జిల్లాలో నెలకొల్పడం ద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు మెం డుగా ఉంటాయని అన్నారు. దీనితో పాటుగా ప్రభుత్వానికి ఆదాయం కూడా సమకూ రుతుందని చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులతో సదరు అంశంపై సమీ క్షించి దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో జూ క్యూరేటర్ సెల్వం, ఆర్డీఓ నిషాంత్ రెడ్డి, జిల్లా పర్యాటక శాఖ అధికారి రూపెంద్ర నాథ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ చేసుకోండి

(మొదటి పేజీ తరువాయి) కేవలం 5 శాతం వడ్డీ తో తొలి విడత కింద రూ.1 లక్ష వరకు, రెండో విడత కింద రూ. 2 లక్షల రుణం అందిస్తారని, ఇది ఇతర లోన్లతో పోలిస్తే చాలా తక్కువని అన్నా రు. దేశంలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని కళాకారులు, చేతి వృత్తుల వారికి ఈ స్కీమ్ వర్తిస్తుందని, అందులో తొలుత 18 సంప్రదాయ వృత్తులైన వడ్రంగి, స్వర్ణకా రులు, కుమ్మరి, కమ్మరి, శిల్పులు, రాతి పని చేసే వారు, చెప్పులు తయారు చేసేవారు, మేసన్, తాపీ పని, బుట్టలు, చాపలు, చీపుర్లు, తాళ్లు అల్లేవారు, సంప్రదాయకంగా బొమ్మలు తయారు చేసేవారు, క్షురకులు, పూలదండలు చేసేవారు, లాండ్రీ , టైలర్, చేపల వలలు తయారు చేసేవారు, సుత్తి- పనిముట్లు తయారు చేసేవారు, తాళాలు తయారు చేసేవారికి ఈ పథక అందనుందన్నారు. పీఎం విశ్వకర్మ పథకానికి సంబం ధించి కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ గతంలోనే చేతివృత్తుల వారికి శిక్షణ కార్యక్రమం కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రకటించారని, బేసిక్, అడ్వాన్స్‌డ్ స్థాయిలో ఈ శిక్షణా కార్యక్రమాలు ఉంటాయన్నారు. ట్రైనీలకు రోజుకు రూ.500 చొప్పున ఆర్థిక సహాయం అందిచడం జరుగుతుందని, పారిశ్రామిక పనిముట్ల కొనుగోలు కోసం అవసరమైన వారికి రూ.15,000 విలువ చేసే పనిముట్లు తో కూడిన కిట్ ను అందించడం జరుగుతుం దన్నారు. ఇందులో బాగంగా చిత్తూరు జిల్లాలో టైలర్ లు మినహా వడ్రంగి, స్వర్ణకా రులు, కుమ్మరి, కమ్మరి, శిల్పులు, రాతి పని చేసే వారు, చెప్పులు తయారు చేసేవారు, మేసన్, తాపీ పని, బుట్టలు, చాపలు, చీపుర్లు, తాళ్లు అల్లేవారు, సంప్రదాయకంగా బొమ్మలు తయారు చేసేవారు, క్షురకులు, పూలదండలు చేసేవారు, లాండ్రీ , చేపల వలలు తయారు చేసేవారు, సుత్తి- పనిముట్లు తయారు చేసేవారు, తాళాలు తయారు చేసేవారు సి. యస్. సి సెంటర్, గ్రామ/వార్డ్ సచివాలయం నందు రిజిస్ట్రేషన్ చేసుకోవలిసిందిగా జిల్లా కలెక్టర్ సూచించారు.

అడవి కాదురో... ఇది ఊరే

(మొదటి పేజీ తరువాయి) తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండల పరిధిలోని నేతాజీ నగర్ గ్రామంలో కనీస వసతులు లేకపోవడంతో గ్రామస్థులు ఇక్కట్లు పడుతున్నా అధికారులు గాని, పాలకులు గాని పట్టించుకోవడం లేదు. ఈ గ్రామానికి సరైన రోడ్డు, తాగునీటి సుదుపాయాలు కూడా అంతంతమాత్రంగానే ఉన్నాయి. ఉన్న చేతి బోర్లు మరమ్మతులకు గురయ్యాయి. దీనికి తోడు ఈ గ్రామంలో కనీసం వీధి దీపాలు కూడా వెలగడం లేదు. గ్రామంలోని రోడ్లన్నీ చినుకుపడితే చిత్తడిగా మారుతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామానికి ఇస్తున్న నిధులు ఏమవుతున్నాయని పలువురు గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకోవాలని పలువురు కోరుతున్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలు ఏమయ్యాయి..?

దొరవారిసత్రం మండల పరిధిలోని నేతాజి నగర్ గ్రామంలో సుమారు 60 కుటుంబాలు నివాసముంటున్న దళిత వాడ ఉంది. ఈ గ్రామంలో 300 మంది జనాభా ఉన్నారు. దట్టమైన ముళ్ల చెట్లు కమ్ముకొని ఉన్న ఈ గ్రామంలో ఇప్పటి వరకు ఎలాంటి సిమెంట్ రోడ్లు వేయకపోవడం చాలా దారుణం. దీనికి తోడు కనీసం మట్టి రోడ్లు కూడా వేయకపోవడంతో వీధులు అంతా బురదమయంగా మారాయి. గ్రామాల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేసిన నిధులు ఏమయ్యాయని పలువురు ప్రశ్నిస్తున్నారు. దీనికి తోడు ఎన్నికల సమయంలో తప్ప ఈ గ్రామం వైపు అధికారులు గానీ, పాలకులు గానీ కన్నెత్తి చూడడం లేదని గ్రామస్థులు వాపోతున్నారు. దీనికి తోడు ఐదేళ్లు క్రితం ఈ గ్రామంలో ఇసుక డంపింగ్ యార్డ్‌ను ఏర్పాటు చేశారు. అయితే ఈ ఇసుక యార్డ్‌లో ఇసుక అమ్మకాలు కోసం రాష్ట్రా స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికారులు, ప్రజా ప్రతినిధులు ఈ ఇసుక డంపింగ్ యార్డ్ వద్దకు వస్తుంటారు. కానీ గ్రామంలోకి వచ్చి గ్రామంలో వసతుల లేమిని పట్టించుకునే వారే లేరని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు తమ గ్రామాన్ని పట్టించుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

విద్యుత్ సరఫరానే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి) వర్షం కురిసే సందర్భాల్లో విద్యుత్ స్తంభాలను తాకరాదనే అంశాలపై వినియోగదారులకు అవగాహన వుండాలన్నారు. అదేవిధంగా రైతుల పొలాల్లో లూజు లైన్లను గుర్తించినట్లయితే వెంటనే విద్యుత్ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ అంశాలపై జన సమూహం ఎక్కువగా వుండే ప్రాంతాల్లో తరచూ అవగాహనా కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులకు సూచించారు. సోలార్ విద్యుత్ వినియోగంపై వినియోగదారులను చైతన్యవంతం చేయాలని కోరారు. రైతులకు వ్యవసాయ విద్యుత్ సర్వీసులను త్వరితగతిన విడుదల చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా అన్ని కేటగిరీల సర్వీసులను సకాలంలో విడుదల చేయాలని సూచించారు.సంస్థ పరిధిలో ట్రాన్స్ ఫార్మర్ ఫెయిల్యూర్స్ ను తగ్గించేందుకు అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. క్షేత్రస్థాయిలో ఎక్కడైనా ట్రాన్స్ ఫార్మర్లు మరమ్మతుకు గురైతే వెంటనే మార్చాలని ఆదేశించారు. ట్రాన్స్ ఫార్మర్ల ఫెయిల్యూర్స్ ఎక్కువగా వున్నట్లయితే సంబంధిత అధికారులు, సిబ్బంది పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా సంస్థ పరిధిలో సుదీర్ఘ కాలంగా పెండింగ్ వున్న విద్యుత్ బకాయిలను వసూలు చేసేందుకు అత్యధిక ప్రాధాన్యతనివ్వాలని సూచించారు. ఎపిఎస్పిడిసిఎల్ మొబైల్ యాప్ ను సరళతరంగా వుండే విధంగా అభివృద్ధి చేశామని, ఈ అంశంపై వినియోగదారుల్లో అవగాహన పెంపొందించాలన్నారు. వినియోగదారులు గూగుల్ ప్లేస్టోర్ ద్వారా మొబైల్ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని, సకాలంలో విద్యుత్ బిల్లులను చెల్లించవచ్చని వివరించారు. వినియోగదారులు విద్యుత్ అంతరాయాలు, సమస్యలపై టోల్ ఫ్రీ నంబరు: 1912 లేదా 1800 425 155333కు కాల్ చేయడం, చాట్ బోట్, 91333 31912 నంబరుతో వాట్సాప్ చాట్ ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా వాటిని త్వరితగతిన పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్/ ఫైనాన్స్(ఎఫ్ఎసి) వై. లక్ష్మీ నరసయ్య, డైరెక్టర్/ప్రాజెక్ట్స్ (ఎఫ్ఎసి)పి. అయూబ్ ఖాన్, చీఫ్ జనరల్ మేనేజర్లు జె. రమణా దేవి, కె. ఆర్. ఎస్. ధర్మజ్ఞాని, పి. హెచ్. జానకిరామ్, కె. ఆదిశేషయ్య, ఆర్. పద్మ, ఎన్. శోభావాలెంటీనా, జనరల్ మేనేజర్లు రామచంద్ర రావు, కృష్ణారెడ్డి, మురళి, శ్రీకాంత్, సురేంద్ర రావు, శ్రీనివాసులు, ఇస్మాయిల్, సూపరింటెండింగ్ ఇంజనీర్లు సురేంద్ర నాయుడు, విజయన్, రమణ, ఉమాపతి, సంపత్ కుమార్ తో పాటు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

భారత అంతరిక్ష పరిశోధన ఎదిగింది

(మొదటి పేజీ తరువాయి) రావడానికి ఎలన్ మాస్క్ అనే అమెరికన్ ఇంజనీర్ (టెల్స కంపెనీ) ప్రయత్నస్తున్నాడని అది తప్పకుండా విజయవంతం అవుతుందని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించి విద్యార్థులు అడిగిన అనేక ప్రశ్నలకు ఉత్ప్రేరణ కలిగించే విధంగా సమాధానాలు చెప్పారు. మోహన్ బాబు విశ్వవిద్యాలయ కులపతి మోహన్ బాబు మాట్లాడుతూ సోమనాథ్ లాంటి వ్యక్తి భారతదేశానికి గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రో ఛాన్సెలర్ మంచు విష్ణు, ఉపకులపతి నాగరాజ రామారావు, రిజిస్ట్రార్ సారథి, డీన్లు, ఆచార్యులు, అధ్యాపకులు, ఎంబీయూ విద్యార్థులు వివిధ పాఠశాల కళాశాల నుండి వచ్చిన విద్యార్థులు పాల్గొన్నారు.

గుడి స్థలానికి జయమ్మకు సంబంధం లేదు

కబ్జా చేయాలనే గ్రామస్తులపై ఆరోపణలు

విశ్రాంత డీఈ రామదాసు

కబ్జారాయుళ్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

గ్రామస్తుల డిమాండ్

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : దేవదాయశాఖ ఆధ్వర్యంలో తిరుపతి రూరల్ మండలం సీ.మల్లవరం పంచాయితీ కాలూరు గ్రామంలో నిర్మిస్తున్న రాముల వారి ఆలయానికి జయమ్మకు సంబంధం లేదని, గ్రామస్తులు అందరూ కలిసి 76ఏళ్ల క్రితమే ఆలయాన్ని నిర్మించినట్లు విశ్రాంత డీఈ ఎస్. రామదాసు తెలిపారు. గురువారం కాలూరులోని రాములవారి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గ్రామస్తులతో కలిసి ఆయన మాట్లాడారు. 1948లో స్వర్ణముఖి నది ఉధృతికి కొట్టుకువచ్చిన కలపను నాటి గ్రామ యువకులు అందరూ కలిసి విక్రయించారని, నాడు వచ్చిన రూ. 150 లను గ్రామంలో చీటీ నిర్వహించి,రెండు, మూడేళ్ల తర్వాత వచ్చిన పెద్ద మొత్తంతో గ్రామస్తులు సంయుక్తంగా రామాలయం నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఆసమయంలో గుడి నిర్మాణానికి స్థలం లేకపోవడంతో మా పెదనాన్న శ్యామల క్రిష్ణయ్య ఇంటి స్థలంను ఇచ్చామన్నారు. దీంతో 1948లో రాములవారి ఆలయాన్ని నిర్మించినట్లు చెప్పారు.అప్పటికీ జయమ్మకు కేవలం ఎనిమిది ఏళ్లు మాత్రమే అన్నారు. పూతలపట్టులోని అత్తగారి ఊరు నుంచి బ్రతుకు దెరువు కోసం కాలూరుకు వచ్చిన జయమ్మకు నివాసం ఉండేందుకు నాడు కేవలం 12 అంకణాల స్థలం మాత్రమే ఉందని గుర్తు చేశారు. శిథిలావస్థకు చేరిన రామాల యంను జీర్ణోద్ధరణ చేసేందుకు రూ. 29.60 లక్షలు మంజురు అయ్యాయని,గుడి నిర్మాణం కూడా 80శాతం పూర్తి అయిన తర్వాత జయమ్మ బంధువులు గుడి నిర్మాణాన్ని అడ్డుకోవడం దారుణమన్నారు. తమ పెదనాన్న స్థలంలో 76 ఏళ్ల క్రితం నిర్మించిన గుడిని తామే దానం చేసినట్లు జయమ్మ బంధువులు చెప్పడం మానుకోవాలని,లేకుంటే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.గ్రామస్తుల ఆందోళన... రాజకీయ ప్రోద్భలంతో రాములవారి ఆలయ నిర్మాణాన్ని అడ్డుకుం టున్న వారిపై చర్యలు తీసుకోవాలని కాలూరు గ్రామస్తులు గురువారం ఆలయం వద్ద ఆందోళన చేపట్టారు. 76 ఏళ్ల క్రితం నిర్మించిన ఆలయానికి ఇప్పుడు టీడీపీ నేతల పేరు చెప్పి కబ్జా చేయాలని చూస్తున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

ఉచిత వైద్య శిబిరం పుత్తూరు ప్రాజెక్ట్ ఐసిడిఎస్ వారి ఆధ్వర్యంలో టాటా ట్రస్ట్ ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : గురువారం ఉదయం 10 గంటల నుండి, సాయంకాలం 4 గంటల వరకు, పుత్తూరు ప్రాజెక్ట్ ఐసిడిఎస్ మరియు టాటా ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో పుత్తూరు మరియు వడమాలపేట మండలాల లోని 100 మంది అంగన్వాడీ సహాయకులకు, ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా టాటా ట్రస్ట్ క్యాన్సర్ హాస్పిటల్, తిరుపతి వారి సహకారంతో తిరుపతి జిల్లాలో అనేక పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ముందస్తు జాగ్రత్తగా అంగన్వాడీ కార్యకర్తలకు మరియు అంగన్వాడి సహాయకులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవగాహన కల్పించడం జరుగుతున్నది కావున ఐసిడిఎస్ లో ఉన్న మహిళా సభ్యుల సౌకర్యార్థం గర్భసంచి ,రొమ్ము క్యాన్సర్, నోటి క్యాన్సర్ పై అవగాహన మరియు ఉచిత స్క్రీనింగ్ పరీక్షలతోపాటు బీపీ ,షుగర్ లు పరీక్షలు చేసి తగిన సలహాలు సూచనలు అందజేయడం జరిగినది మంచి అలవాట్లు మరియు పోషకాహారము స్త్రీలు తీసుకోవడం వలన అనారోగ్యం బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండడానికి తోడ్పడుతుందని తెలియజేశారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని కసిరెడ్డి పద్మజా ఐసిడిఎస్ సూపర్వైజర్లు గీతాంజలి సంధ్య అనిత మనీలా రోజా రమణి సహాయకులు మరియు టాటా ట్రస్ట్ కోఆర్డినేటర్ రెడ్డి కుమారి, డాక్టర్ వెంకయ్య మెహతాబ్ స్టాఫ్ నర్స్ మహేంద్ర తదితరులు పాల్గొనడం జరిగినది.

విద్యా కమిటీ ఎన్నికల ను తనిఖీ చేసిన డిప్యూటీ డిఇఓ



విశాలాంధ్ర - తడ : విద్యా కమిటీ చైర్మన్ పదవుల కోసం జరిగిన ఎన్నికలను గురువారం నాయుడుపేట డిప్యూటీ డిఇఓ శాంతి కుమారి ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు తడ మండలంలో మొత్తం 49 పాఠశాలలు ఉన్నాయి .ఇందులో 45 పాఠశాలలు విద్యా కమిటీ చైర్మన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మూడు పాఠశాలల్లో ఎన్నికలు జరిగి కమిటీ చైర్మన్ల ను ఓటింగ్ పద్ధతిలో ఎన్నుకున్నారు. మండలంలోని వాటంబెడు కుప్పం పాఠ శాలలో ఫోరం లేకపోవడంతో ఎన్నికలు వాయిదా పడ్డాయి ఈ విషయాన్ని తెలుసుకున్న డిఈవో శాంతకుమారి వాటంబెడు పాఠశాలను పరిశీలించారు. ఆగిపోయిన పాఠశాల చైర్మన్ ఎన్నికలను తొందర్లో ప్రకటిస్తామని డీ ఈ ఓ పేర్కొన్నారు. వీరితో పాటు మండల విద్యాశాఖ అధికారి మల్లికార్జున్ పాల్గొన్నారు.

పాకాల ఉన్నత పాఠశాల కమిటీ ఎన్నికలు ఏకగ్రీవం

విశాలాంధ్ర -పాకాల : పాకాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల మేనేజ్ మెంట్ కమిటీ ఎన్నికలు గురువారం ఏకగ్రీవంగా జరిగాయి. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ రఫీ అధ్యక్షతన విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నత పాఠశాలలో సమావేశమై 15 మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం వీరందరూ కలిసి పి .ముని ప్రభాకర్ ను అధ్యక్షుడిగా బి. సరిత ఉపాధ్యక్షురాలుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే శ్రీధర్ ,రేష్మ, కుమారి ,రూప, సల్మా సుల్తానా, షబీర్ , మీరీ ,జీవిత ,శివకుమార్ ,దేవి ,సురేంద్ర , పూజ ,సరస్వతి లను సభ్యులుగా ఎన్నుకున్నారు. వీరితో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయుదు,మరో ఉపాధ్యాయుడు, వార్డు మెంబరు ,అంగన్వాడీ కార్యకర్త , మహిళ సమాఖ్య అధ్యక్షులు తోపాటు మరో ముగ్గురు కో ఆప్టేడ్ సభ్యుల తో కలసి ఎనిమిది మంది ఎక్స్ ఆఫి షియో సభ్యులుగా కొనసాగుతారు. కొత్తగా ఎన్నికైన కమిటీ చే పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రమాణస్వీకారం చేయించారు.

బాలాయపల్లి మండలంలో ప్రశాంతంగా ఎస్ఎంసి ఎన్నికలు

జయంపులో ఎన్నికైన వారికీ కార్తీక్ రెడ్డి అభినందనలు



విశాలాంధ్ర- బాలాయపల్లి : బాలాయపల్లి మండలంలో ప్రశాంతంగా విద్యా కమిటీ చైర్మన్ , వైస్ చైర్మన్‌ల ఎన్నికలు గురువారం ప్రశాంతంగా జరిగాయి. మండలంలో 59 ప్రాథమిక పాఠశాలలకు గాను 58 పాఠశాలల్లో ఎన్నికలు జరగ్గా గొట్టికాడు లో ఎన్నికలు వాయిదా పడ్డాయి , , 5 జిల్లా ఉన్నత పాఠశాలలు 5యూపీ స్కూల్స్ ఉన్నాయి. ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. పాఠశాలలో విద్యా కమిటీ చైర్మన్లకు విద్యార్థుల తల్లిదండ్రులు పోటీ పడగా అందులో మెజార్టీ సభ్యుల ద్వారా విద్యా కమిటీ చైర్మన్లను ఎంపిక చేశారు. జయంపు ఉన్నత పాఠశాల లో చైర్మన్ గా వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ గా రేవతి ఎన్నికయ్యారు.నూతన కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ లకు మండల వైస్సార్సీపీ కన్వీనర్ వెందోటి కార్తీక్ రెడ్డి అభినందనలు తెలిపారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ప్రతి పాఠశాల అభివృద్ధికి విద్య కమిటీ చైర్మన్ తోడ్పడి పాఠశాల న అభివృద్ధి చేయాలని అని సూచించారు. ఎక్కడ కూడా ఎలాంటి గొడవలు లేకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరిపించిన ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులకు మండల విద్యాశాఖ అధికారి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీసిటీలో మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన

500 పైగా పరిశ్రమల ఉద్యోగులు,విద్యార్థులు రక్తదానం

విశాలాంధ్ర- సత్యవేదు : శ్రీసిటీ 16వ వార్షికోత్సవాన్ని పురస్కరించు కుని మంగళవారం శ్రీసిటీలోని మూడు వేర్వేరు ప్రదేశాల్లో రక్తదాన శిబిరం నిర్వహించారు. సెంట్రల్ జీఎస్టీ కమిషనరేట్,శ్రీసిటీ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక ట్రేడ్ సెంటర్,బిజినెస్ సెంటర్, ఈఎంసి కేంద్రం వద్ద శిబిరాలు ఏర్పాటు చేశారు. ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 3.30 వరకు సాగిన ఈ కార్యక్రమంలో యాక్సలెంట్ ఫార్మా, బ్రేక్స్ ఇండియా, ఇసు జు,నిట్టాన్ ఇండియా,రాకవర్త్, వెర్మీరిన్,టిల్,ఈ-ప్యాక్ సహా 40 పరిశ్రమల ఉద్యోగులు,సూళూరుపేట గోకుల కృష్ణ ఇంజనీరింగ్, సత్యవేడు ప్రభుత్వ డిగ్రీ కళాశాలల విద్యార్థులు మొత్తంగా 500 మందికి పైగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి మాట్లాడుతూ ప్రాణాలను రక్షించే కీలక ప్రక్రియ అయిన రక్తదానంలో భాగస్వాములు కావడానికి ముందుకు వచ్చిన రక్త దాతలకు మంచి కార్యక్రమానికి చొరవ చూపిన జీఎస్టీ కమిషనరేట్ అధికారులకు అభినందనలు తెలిపారు. శ్రీసిటీ 16వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని చేపట్టిన ఈ కార్యక్రమానికి మంచి స్పందన రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో పాల్గొన్న నెల్లూరు జీఎస్టీ కమిషనరేట్ సూపరింటెండెంట్ సునీల్ గౌతమ్, రక్తదాన శిబిరం విజయవంతం చేసేందుకు కృషి చేసిన శ్రీసిటీ యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. తిరుపతి,నెల్లూరు రెడ్ క్రాస్ సొసైటీ మరియు తిరుపతి ఎన్టిఆర్ ట్రస్టు చెందిన సిబ్బంది ఆధ్వర్యంలో సాగిన శిబిరంలో శ్రీసిటీ ఫౌండేషన్ అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. శ్రీసిటీ వైస్ ప్రెసిడెంట్ (కస్టమర్ రిలేషన్స్) రమేష్ కుమార్, సీఎస్సార్ మేనేజర్ నిరీషా సన్నారెడ్డి,హెచ్ ఆర్ ప్రతినిధి వి.శివకుమార్ రెడ్డి,శ్రీసిటీ ఫౌండేషన్ సీనియర్ మేనేజర్ సురేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కుప్పం-తిరుపతి నూతన బస్సును ప్రారంభించిన ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

విశాలాంధ్ర - కుప్పం : కుప్పం-తిరుపతి నూతన బస్సును తెలుగుదేశం పార్టీ కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ కుప్పం ఆర్టీసీ డిపోలో గురువారం నూతన బస్సును పూజలు నిర్వహించి ప్రారంభించారు. అనంతరం బస్సును శ్రీ ప్రసన్న తిరుపతి గంగమ్మ ఆలయం వరకు ఎమ్మెల్సీ డా. కంచర్ల శ్రీకాంత్ నడిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో కుప్పం ఆర్టీసీ డిపోను ఇప్పటికే ప్రక్షాళన చేసామన్నారు. కుప్పం ఆర్టీసీ డిపోలో ఇప్పటికే పలు నూతన బస్సులను ప్రారంభించామన్నారు. రానున్న రోజుల్లో కుప్పం డిపోకు ఎలక్ట్రిక్ బస్సులు తీసుకొస్తామ న్నారు. కుప్పం ఆర్టీసీ డిపోను ఆదర్శ డిపోగా తీర్చిదిద్దడమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ఆర్టిసి డిఎం పెంచలయ్య, మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు రాజ్‌కుమార్, నరసింహులు, బలరాం, కౌన్సిలర్ జిమ్ దాము, నేతలు జాకీర్, డాక్టర్ వెంకటేష్, సత్యేంద్ర శేఖర్, ప్రతాప్ కుమార్, శాంతారామ్ తదితరులు పాల్గొన్నారు.

కనమనపల్లి ఎంపీపీ స్కూల్ కమిటీ చైర్మన్‌గా బాలు

విశాలాంధ్ర - కుప్పం : కనమనపల్లి ఎంపీపీ స్కూల్ కమిటీ చైర్మన్‌గా బాలును విద్యార్థిణీ విద్యార్థుల తల్లి తండ్రులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. చైర్మన్ బాలు ఈ సందర్భంగా మాట్లాడుతూ సిఎం నారచంద్రబాబునాయుడుకి ధన్యవాదాలు అని నన్ను ఎన్నుకొన్న విద్యార్థుల తల్లి తండ్రులకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను అని, నాపై నమ్మకంతో స్కూల్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు అప్పగించారని, పాఠ శాల అభివృద్ధికి కట్టుబడి ఉంటానని పాఠశాల చైర్మన్ బాలు అన్నారు.

పాఠశాల విద్యాకమిటీ చైర్మెన్‌గా శంకరప్ప ఏకగ్రీవం

విశాలాంధ్ర - చిత్తూరు : రామకుప్పం మండల పరిధిలోని మేజర్ గ్రామ పంచాయతీకి చెందిన అయ్యప్పగాని పల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల కు సంభందించి గురువారం విధ్యార్థుల తల్లిదండ్రులు మరియు పాఠ శాల సిబ్బంది సీ. శంకరప్ప ను పాఠశాల చైర్మన్‌గా అదేవిధంగా వైస్ చైర్పన్‌గా కవిత లను ఏకగ్రీవంగా ఎన్నికున్నట్లు ఒకటవ మండల విద్యాశాఖాధికారి మహబూబ్ బాషా తెలిపారు ఈ సంద ర్భంగా నూతన ంగా చైర్మన్ గా భాధ్యతలు స్వీకరించిన శంకరప్ప మాట్లాడుతూ విద్యార్థులు ణాన్యమైన విద్యను అభ్యసిం చడానికి అవసరమైన చర్యలు చేపట్టేందుకు అదేవిధంగా మధ్యాహ్న భోజన పథకాన్ని మెనూ ప్రకారం విద్యార్థులకు అమలు చేసేందుకు మండల తెలుగుదేశం పార్టీ నాయకుల దృష్టికి తీసుకెళ్లి వారి సహకారంతో పాఠశాల కు అవసరమైన అన్ని విధాలా అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తామని తెలిపారు కార్యక్రమం లో మండల తెదేపా అధ్యక్షుడు ఆనందరెడ్డి, గంట్ల రెడ్డి, వెంకటరమణ, సురేష్,పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

స్కూల్ కమిటీ పాఠశాల అభివృద్ధికి కట్టుబడి ఉండాలి - బేటప్ప నాయుడు

విశాలాంధ్ర - కుప్పం : ఓ ఎన్ కొత్తూరు స్కూల్ నూతన కమిటీ చైర్మన్, కమిటీ సభ్యులను విద్యా ర్థిణీ విద్యార్థుల తల్లి తండ్రులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని మాజీ జడ్పీటీసీ బేటప్ప నాయుడు తెలిపారు. ఈ ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ సిఎం నారచంద్రబాబునాయుడు విద్యా వ్య వస్థకు, విద్యార్థుల భవిష త్యుకు పెద్దపీట వేస్తున్నారు అని స్కూల్ కమిటీ పాఠశాల అభివృ ద్ధికి కట్టుబడి ఉండాలి అని . విద్యార్థుల తల్లి తండ్రులు స్కూల్ నూతన కమిటీ సభ్యుల కు సహకరిస్తూ పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. నమ్మకం తో స్కూల్ కమిటీ సభ్యులకు బాధ్య తలు అప్పగించారని, పాఠశాల అభివృద్ధి కి కట్టుబడి వుండాలని, నేను సైతం అభివృద్ధికి కృషి చేస్తానని మాజీ జడ్పీటీసీ బేటప్ప నాయుడు అన్నారు. ఈ కార్యక్రమం లో విద్యార్థుల తల్లి తండ్రులు ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

డివి సత్రంలో ప్రశాంతంగా ఎస్ఎంసి ఎన్నికలు

58 స్కూల్లో ఏకగ్రీవం, 7 పాఠశాలలో ఎన్నికలు

విశాలాంధ్ర - దొరవారిసత్రం : దొరవారి సత్రం మండలంలో ప్రశాంతంగా విద్యా కమిటీ చైర్మన్ , వైస్ చైర్మన్ ల ఎన్నికలు గురువారం ప్రశాంతంగా జరిగాయి. మండలంలో 51 ప్రాథమిక పాఠశాలు, 5 ప్రాథమిక కోన్నత పాఠశాలు , 6 జిల్లా ఉన్నత పాఠశాలు, కస్తూర్బా బాలిక విద్యాలయం, మహాత్మా జ్యోతి పూలే బీసీ గురుకుల పాఠశాల, మోడల్ స్కూలు లో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఇందులో 58 పాఠశాలలో ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగాయి. ఏడు పాఠశాలలో విద్యా కమిటీ చైర్మన్లకు విద్యార్థుల తల్లిదండ్రులు పోటీ పడగా అందులో మెజార్టీ సభ్యుల ద్వారా విద్యా కమిటీ చైర్మన్లను ఎంపిక చేశారు. నూతన కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ లకు ఎంఈఓ లు అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి పాఠశాల అభివృద్ధికి విద్య కమిటీ చైర్మన్ తోడ్పడి పాఠశాల న అభివృద్ధి చేయాలని అని సూచించారు. ఎక్కడ కూడా ఎలాంటి గొడవలు లేకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరిపించిన ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఎంఈఓ శేఖర్, కిష్టయ్యలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

స్థానిక స్వపరిపాలనలో గ్రామపంచాయతీ ప్రధానమైనది: ఎంపిడిఓ

విశాలాంధ్ర - రామచంద్రాపురం : స్థానిక స్వపరిపాలన వ్యవస్థలో గ్రామపంచాయతీ ఎంత ప్రధానమైనదని ఎంపీడీవో ప్రత్యూష అన్నారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సర్పంచ్లు, కార్యదర్శులు,డిజిటల్ సహాయకులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమ ంను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పంచాయితీలో పారిశుద్ధ్యం, అభివృద్ధి పనులు, చెత్త నుంచి సంపద తయారీ వంటి విషయాల పైన శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఇవి ఒకరకంగా చెప్పాలంటే పునఃశ్చరణ తరగతులను ఈ శిక్షణలో చెబుతున్న విషయాలను గతంలో కూడా ఎన్నోసార్లు చెప్పడం జరిగిందన్నారు. గ్రామపంచా యతీలో అభివృద్ధి చెందితే రాష్ట్రం దేశం అభివృద్ధి చెందుతుందని ఆమె వివరించారు.గ్రామ పంచాయతీకి వచ్చే నిధులను పారిశుద్ధ్యం కోసం, అభివృద్ధి పనుల కోసం ఏ విధంగా ప్రాధాన్యత క్రమంలో వినియోగించాలో డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్స్ శిక్షణలో అంశాల వారీగా చెప్పారు. చెత్త నుంచి ఏ విధంగా సంపద సృష్టించవచ్చో చెత్తను ప్రతి ఇంటి వద్ద నుంచి ఎలా సేకరించాలో వివరించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో డీ ఆర్పీలతో పాటు మండలంలోని సర్పంచులు,పంచాయతీ కార్యదర్శులు,డిజిటల్ సహాయకులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల జిల్లా కమిటీ ఏర్పాటుకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-తిరుపతి సిటీ: పారిశుద్ధ్య కార్మికుల జిల్లా సర్వే కమిటీ ఏర్పాటుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ గురువారం ఒక ప్రకటనలె తెలిపారు. మాన్యువల్ స్కావెంజెర్ల జిల్లా సర్వే కమిటీలో మొత్తం నలుగురు సభ్యులు ఉంటారని పేర్కొన్నారు. కమిటీలో పారిశుద్ధ్య కార్మికుల కోసం పని చేసే స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఇద్దరు, పారిశుద్ధ్య కార్మికుల ప్రతినిధులు ఇద్దరు ఉంటారని తెలిపారు. కమిటీలో మహిళకు సభ్యురాలిగా అవకాశం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న వారు తమ పూర్తి వివరాలతో ఈ నెల 12వ తేదిలోపు జిల్లా ఎస్సీ సంక్షేమ, సాధికారత అధికారి కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. పూర్తి వివరాలకు 63011 01354ను సంప్రదించాలన్నారు.

పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని కొత్త ఇండ్లు పురపాలక ఉన్నత పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలను ఎన్నికల అధికారి ఎం సుబ్రహ్మణ్యం నిర్వహించారు ఈఎన్నికల్లో పాఠశాల చైర్మన్గా ఏ మోహన్ రాజును వైస్ చైర్మన్గా పార్వతమును దాదాపు 500 మంది విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఎన్నికైన చైర్మన్ వైస్ చైర్మన్ మాట్లాడుతూ మమ్మలను ఏకగ్రీవంగా ఎన్నుకున్న విద్యార్థుల తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు పాఠశాల అభివృద్ధి కొరకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు విద్యార్థుల అభివృద్ధి కొరకు వారిని ఉన్న స్థానంలో నిలపడం కొరకు మా వంతు పనిచేయడం జరుగుతుందని తల్లిదండ్రులుకు హామీ ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుబ్రహ్మణ్యం యాదవ్ టిడిపి నాయకులు సుబ్రహ్మణ్యం రాజు నాగరాజు జనసేన నాయకులు నరేష్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎంసి ఎన్నికలలో టిడిపి మద్దతు దారులు విజయంపై హర్షం

విశాలాంధ్ర - కార్వేటినగరం : మండలంలోని కార్వేటినగరం ప్రభుత్వఉన్నత పాఠశాల,టికేఎం పేట ఉన్నత పాఠశాల, కెఎం పురం ఉన్నత పాఠశాల, ఆర్కేవిబి పేట జర్నీ ఎన్నికలలో సాంబశివాచారి ఎన్నిక పట్ల జరిగిన ఎస్.సీ.ఎం ఎన్నికలలో టిడిపి మద్దతుదారులు ఎంపిక పట్ల మేళం రవి యాదవ్, దాసరి గణేష్, సోమశేఖర్ యాదవ్, హేమంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. సందని, వెంట్రాముడు, బాలజిలు చైర్మన్గా ఎన్నికైనందుకు అభినందనియమ న్నారు.హర్షం తెలిపిన వారిలో గురు వర్మ, శ్రీనివాస్ లు యాదవ్,గోవిందస్వామి, గోపాల్ శెట్టి,నరేష్, చంద్ర, ఢిల్లీ బాబు, చెంగరాయలు, రాఘవ, మోహన్ దాస్,ధనంజయరాజు తదితరులు పాల్గొన్నారు.

మాయలేడికి రెండున్నరేల్లు జైలు శిక్ష

విశాలాంధ్ర -చిత్తూరు : ఉద్యోగాల పేరిట యువతీ యువకులను మోసగిస్తున్న ఓ మహిళకు రెండున్నర సంవత్సరం జైలు శిక్ష 5000 రూపాయలు జరిమానా విలుస్తూ చిత్తూర్ ఐదవ అడిషనల్ జ్యుడీషియల్ జడ్జి కీర్తన గురువారం తీర్పునిచ్చారు. శ్రీకాకుళం జిల్లా సీతంపేట చెందిన నిర్మల అనే మహిళ ఉద్యోగుల పేరుతో తమ వద్ద భారీగా నగదు వసూలు చేసినట్లు చిత్తూరు చెందిన పలువురు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు నిర్మలాను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. ఈ నేపథ్యంలో నిర్మల పలువురు యువతీ యువకులను మోసించినట్లు రుజువు కావడంతో జడ్జి ఆమెకు రెండున్నర సంవత్సరం 5000 రూపాయలు జరీమాన విధిస్తూ జడ్జి తీర్పునిచ్చారు.

330 మొబైల్ ఫోన్లు రికవరీ

విశాలాంధ్ర -చిత్తూరు : చోరీకి గురైన 330 మొబైల్ ఫోన్లను జాబ్ చాట్ ద్వారా రికవరీ చేసినట్లు చిత్తూరు ఎస్పీ మణికంఠ చందోల్ ఒక ప్రకటనలో తెలిపారు. జాబ్ చాట్ టెక్నాలజీ ద్వారా చోరీకిగురైన సెల్ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. వీటి విలువ సుమారు 70 లక్షల ఉందని ఎస్పీ తెలిపారు.

ఎస్వీయూ గణిత శాస్త్ర విభాగాధిపతిగా సి. జయ సుబ్బారెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం గణిత శాస్త్ర విభాగాధిపతిగా ఆచార్య సి. జయ సుబ్బారెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు పరిపాలన భవనం నుంచి ఉత్తర్వులు అందాయి. గురువారం విభాగాధిపతి చాంబర్లో ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆచార్య జయ సుబ్బారెడ్డిని గణిత శాస్త్ర విభాగం ఆచార్య లు, పరిశోధకులు అకడమిక్ కన్సల్టెంట్లు పూలమాల, శాలువాతో సత్కరించారు. టీచింగ్, నాన్ టీచింగ్, యూనివర్సిటీలోని పలువురు ఆచార్య లు, సిబ్బంది, పరిశోధకులు గణిత శాస్త్ర విభాగాధిపతిగా నియమితులైన జయ సుబ్బారెడ్డిని పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలిపారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆచార్య జయ సుబ్బారెడ్డి మాట్లాడు తూ వర్సిటీలో గణిత శాస్త్ర విభాగ అభివృద్ధి కోసం అధ్యాపకులు, అకడమిక్ కన్సల్టెంట్లు, పరిశోధకులు, విద్యార్థులు బోధనేతర సిబ్బంది అందరి సహకారంతో కృషి చేస్తానన్నారు. విద్యార్థులు చక్కగా తరగతు లకు హాజరై గణిత శాస్త్రంలోని వివిధ స్పెషలైజేషన్లలో సబ్జెక్టులలో పట్టు సాధించి ఉన్నత రంగాల్లో రాణించేందుకు కృషి చేయాలన్నారు. విభాగం తరపున ప్రత్యేకంగా క్యాంపస్ ప్లేస్మెంట్లు నిర్వహించేందుకు కృషి చేస్తాన న్నారు. ఈ అవకాశం ఇచ్చిన ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగ సమాఖ్య

రాష్ట్ర అధ్యక్షులు కోటేశ్వరరావుకు ఘన సన్మానం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులుగా తోటకూర కోటేశ్వర రావు ఎన్నికైన సందర్భంగా గురువారం ఆయన స్వగ్రామమైన కొత్త కండ్రిగలో మేర్లపాక గ్రామ సర్పంచ్ గంగాధరం, ఏర్పేడు ప్రాదేశిక సభ్యులు మెరుం భరత్, శంకరయ్య ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అలంకరించాలని, రాష్ట్ర అధ్యక్షులుగా ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సచివాలయ ఉద్యోగులం దరికీ అందరికీ అండగా ఉండాలని ఈ సందర్భంగా వారు రాష్ట్ర అధ్యక్షులు కోటేశ్వర రావును కోరారు. ఈ సందర్భంగా కోటేశ్వం ర్రావు మాట్లాడుతూ తనపై నమ్మ కం ఉంచి తనను ఈ పదవికి ఎన్నిక చేసిన రాష్ట్ర కమిటీకి ధన్య వాదాలు తెలియజేశారు. ఈ పదవి ఉద్యోగుల పట్ల మరింత బాధ్య తను పెంచిందని, ఎప్పట ికప్పుడు సచివాలయ సిబ్బంది సమస్యల ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, సచివాలయ ఉద్యోగులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఈ సందర్భం గా తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ సర్పంచ్ చింత వెంకటరమణ య్యా,మస్తాన్, హరినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో ఉప లోకాయుక్త న్యాయమూర్తి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని గురువారం ఏపీ ఉప లోకాయుక్త న్యాయమూర్తి జస్టిస్ పి.రజని కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఈమెకు స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశా రు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండి తులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసా దాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అసిస్టెంట్ కమిషనరు మల్లికార్జున ప్రసాద్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డిఐఓ.హనుమంతరావు

విశాలాంధ్ర-వెదురుకుప్పం: మండలం లోని పచ్చికాపల్లం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా డి.ఐ.ఓ. డాక్టర్ హనుమం తరావు గురువారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా సిబ్బంది లేకపోవడం ,అటెండెన్స్ రిజిస్టర్లు పరిశీలించారు. అదేవిధంగా గత కొద్దిరోజులుగా విధులకు హాజరు కాకుండా ఉన్న యు .డి. సి. కి అటెండెన్స్ లో ఆబ్సెంట్ వేసినట్లు తెలిసింది. సకాల ంలో విధులకు హాజరుకాలేదని వైద్య సిబ్బందిపై మండిపడ్డారు. సమయపాలన పాటించకపోతే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అనంతరం మందుల గడువు ను పరిశీలించి మందుల నిర్దేశిత గడువులు చూసి రోగులకు అందించాల న్నారు. ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. సీజనల్ వ్యాధులు పై గ్రామాల్లో అవగాహన కల్పించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఏర్పేడు మండలంలో ప్రశాంతంగా ఎస్ఎంసి ఎన్నికలు

67 స్కూల్లో ఏకగ్రీవం, 3 పాఠశాలలో ఎన్నికలు

విశాలాంధ్ర- ఏర్పేడు : ఏర్పేడు మండలంలో ప్రశాంతంగా విద్యా కమిటీ చైర్మన్ , వైస్ చైర్మన్ ల ఎన్నికలు గురువారం ప్రశాంతంగా జరిగాయి. మండ లంలో 63 ప్రాథమిక పాఠశాలు, 7 జిల్లా ఉన్నత పాఠశాలలో ఉన్నాయి. ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగా యి. ఇందులో 67 పాఠశాలలో ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగాయి. మూ డు పాఠశాలలో విద్యా కమిటీ చైర్మన్లకు విద్యార్థుల తల్లిదం డ్రులు పోటీ పడగా అం దులో మెజార్టీ సభ్యుల ద్వారా విద్యా కమిటీ చైర్మన్లను ఎంపిక చేశారు. నూతన కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ లకు ఎంఈఓలు అభినందనలు తెలి పారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి మాట్లాడు తూ ప్రతి పాఠశాల అభివృద్ధికి విద్య కమిటీ చైర్మన్ తోడ్పడి పాఠశాల అభివృద్ధి చేయాలని అని సూచిం చారు. ఎక్కడ కూడా ఎలాంటి గొడవలు లేకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరిపించిన ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులకు మండల విద్యాశాఖ అధికారి ప్రేమలత,దయాకరలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ముగ్గురు బాలకార్మికులకు విముక్తి

విశాలాంధ్ర- తిరుపతి సిటీ: బాల కార్మికుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా కార్మిక శాఖా అధికారులు, ప్రగతి స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్తంగా గురువారం తిరుపతి నగరంలోని పలు షాపింగ్ మాల్స్, రెస్టారెంట్లలో తనిఖీ చేశారు. పని ప్రదేశాల్లో ఎవరైనా బాలకార్మికులు పనిచేస్తున్నారా అంటూ చుట్టు పక్కల వారిని ఆరా తీశారు. ఈ తనిఖీల్లో ముగ్గురు బాల కార్మికులను గుర్తించి వారిని పని నుంచి విముక్తి కలిగించి నట్లు చెప్పారు. బాలలతో పని చేయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుం టామని అధికారులు హెచ్చరించారు. ఎక్కడైనా బాల కార్మికులు పనిచేస్తు న్నట్లు తెలిస్తే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో లేబర్ డిపార్ట్మెంట్ ఆఫీసర్స్ రంగనాథ్, రాజయ్య, శ్రీమన్నారాయణ, ప్రగతి సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రాజారెడ్డి, సోషల్ కమ్యూనిటీ ఆర్గనైజేషన్ మధుబాబు, వెంకటరత్నం, మల్లికార్జున పాల్గొన్నారు.

వెదురుకుప్పంలో ఏస్ఎంసి ఎన్నికలు ప్రశాంతం

విశాలాంధ్ర-వెదురుకుప్పం: మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా పూర్తి చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి మహేశ్వర రావు తెలిపారు.గురువారం మండలంలోని 78 పాఠశాలలలో విద్యార్థుల తల్లిదండ్రుల కు స్కూల్ కిమిటీ ఎన్నికలు నిర్వహించగా అన్నీ పాఠశాలల్లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఆయన చెప్పారు.ఈ ఎన్నికల సమయంలో చిన్న చిన్న ఘటనలు మినహా ప్రశాంతంగా ముగిసిందని అన్నారు.అన్ని పాఠశాలల్లో ప్రశాంతంగా ఏకగ్రీవ ఎన్నికలకు సహకరించిన ప్రజా ప్రతినిధులకి,రాజకీయ నాయకులకు,విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఏర్పేడు మండలంలో ప్రశాంతంగా పాఠశాల విద్యా కమిటీ ఎన్నికలు

విశాలాంధ్ర- ఏర్పేడు : ఏర్పేడు మండలంలో ఉన్న 70 పాఠశాలలకు ప్రశాంతంగా పాఠశాల విద్యా కమిటీ ఎన్నికలు జరిగాయి.ఇందులో 67 పాఠశాలలకు ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగాయి. మూడు పాఠశాలలకు మాత్రం ఎన్నికలు జరిగాయి. అందులో మునగలపాలెం హైస్కూల్ కు, బండారుపల్లి మరియు కృష్ణంపల్లి ప్రాథమిక పాఠశాలలో కూడా ఎన్నికలు జరిగాయి.

టాటా క్యాన్సర్ కేర్ ఫౌండేషన్, ఎస్విసిఈ కళాశాల ఆధ్వర్యంలో విద్యార్థులకు క్యాన్సర్‌పై అవగాహన

విశాలాంధ్ర - తిరుపతి : టాటా క్యాన్సర్ కేర్ ఫౌండేషన్ కు చెందిన తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర ఇనిస్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్ కేర్ అడ్వాన్స్డ్ రీసెర్చ్ కేంద్రం, కరకంబాడి రోడ్డులో గల శ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల ఎంబీఏ విభాగం మరియు ఎస్ వి కళాశాలల మహిళా సాధికారిక విభాగం సంయుక్తంగా గురువారం 'సర్వికల్ క్యాన్సర్, సంబంధిత వ్యాక్సిన్, పొగాకు సమస్యలు' అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. శ్రీ వెంకటేశ్వర ఇనిస్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్ కేర్ అడ్వాన్స్డ్ రీసెర్చ్ కేంద్రం వైద్యు లు డాక్టర్ పి. నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గర్భాశయ క్యాన్సర్, హ్యూమన్ పాపిల్లోమా వైరస్ వ్యాక్సిన్ మరియు పొగాకు వాడకం వల్ల కలిగే ప్రమాదాలపై సమగ్ర అవగాహన కల్పించారు. కీలకమైన ఆరోగ్య విషయాల గురించి యువకులలో అవగాహన కల్పించడం, చైతన్యాన్ని పెంపొందించడం లక్ష్యంగా సమగ్ర సమాచారాన్ని విద్యార్థులకు వివరించారు. ముందస్తు టీకా ప్రాముఖ్యత, పొగాకు వినియోగం వ్యతిరేక నివారణ చర్యలు గురించి డాక్టర్ పి. నాగేశ్వర్ రెడ్డి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ ఆరోగ్య సమస్యల ప్రమాదాల గురించి తెలుసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరచుకోవాలంటూ వారు విద్యార్థులను ప్రోత్సహించారు.చికిత్స కంటే నివారణ ఉత్తమం అని వ్యాఖ్యానించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్ సుధాకర్ రెడ్డి గర్భాశయ క్యాన్సర్, పొగాకు ప్రమాదాల గురించి యువతకు అవగాహన కల్పించేందుకు ఎస్ విఐసిసిఎఆర్ మిషన్ చేపట్టిన కార్యక్రమంలో భాగస్వామ్యులు కావడం పట్ల తాము గర్విస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ ఎం. నీరజ ,మహిళా సాధికారత సెల్ కోఆర్డినేటర్ రేణుక,బీటెక్ ,ఎంటెక్ విద్యార్థిని విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

బాలుర ఉన్నత పాఠశాల చైర్ పర్సన్‌గా విమల

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల చైర్ పర్సన్‌గా విమలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం పాంశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు జరిగాయి. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి సూచనల మేరకు బీసీ మహిళ విమలను చైర్ పర్సన్ గా ఎన్నుకున్నారు. ఇక వైస్ చైర్మన్ గా సాలి రాజా, కో-ఆప్షన్ సభ్యులుగా డి. లావణ్య, సి.శివారెడ్డి కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. ఈ కార్యక్రమంలో పోలూరు శ్రీనివాసులురెడ్డి, వెంకటరమణ, మోహన్ గౌడ్, కేవీ ప్రతాప్, ఎమ్మెస్ రెడ్డి, గోపి, ఆర్ముగం, దొరబాబు, నాగరాజ, మురళి, మునిరాజా, శివారెడ్డి, మునిసుబ్బారెడ్డి, రాజేందర్, బి.రూకేష్, ఎస్ కే షఫీ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ యువనేత వంకాయల సిద్దులయ్య మానవత్వం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తెలుగుదేశం పార్టీ యువనేత వంకాయల సిద్ధులయ్య మానవత్వం చాటుకున్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని శుకబ్రహ్మాశ్రమం సమీపంలో గల సాధు స్వయంభు స్వామి వద్ద వంట మాస్టరుగా పని చేస్తున్న వ్యక్తి తీవ్ర అనారోగ్యం బారిన పడటంతో గురువారం ఆయన్ను వంకాయల సిద్ధులయ్య ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించారు. ఆయనకు వైద్య పరీక్షలు చేయించారు. అదేవిధంగా వంట మాస్టరుకు స్నానం చేయించి కొత్త దుస్తులు తీయించారు. ఇంకా రెండు రోజుల పాటు ఆస్పత్రిలో ఉండాలని వైద్యులు సూచించడంతో వైద్యం చేయిస్తున్నారు. సాధు స్వయంభు స్వామి వద్ద పని చేస్తున్న వంట మాస్టరుకు సాయం చేసిన వంకాయల సిద్దులయ్యను పలువురు అభినందించారు.

నూతన తహశీల్దార్‌గా రమేష్ బాబు

విశాలాంధ్ర-వెదురుకుప్పం: నూతన తహశీల్దార్ గా రమేష్ బాబు గురువారం సాయం త్రం బాధ్యతలు చేపట్టారు.ఈసందర్భంగా రెవిన్యూ సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడు తూ.. రెవెన్యూ పరమైన సమస్యలు పై వచ్చే లబ్దిదారుల కు సకాలంలో పనులు పూర్తి చేయాలన్నారు. ప్రధానంగా గ్రామ రెవెన్యూ అధికారులు అందుబాటులో ఉండాలన్నారు.సచివాలయం పరిధిలో వచ్చే రెవెన్యూ దరఖాస్తులు ఎప్పటికప్పుడు పరిష్కారం చూపాలన్నారు.ఎలాంటి ఆక్రమణలు,సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారులు, సర్వేయర్ లు,వీఆర్ఏ లు పాల్గొన్నారు.

మండలంలో విద్యా కమిటీల నియామకాలు ఏకగ్రీవం

విశాలాంధ్ర - వి. కోట: రాష్ట్ర వ్యాప్తంగా గురువారం జరిగిన ప్రాథమిక, ప్రాథమి కోన్నత అలాగే ఉన్నత పాఠశాలల యాజమాన్య కమిటీల ఎంపికలో భాగంగా మండల ంలోని 104 ప్రాథమిక, 3 ప్రాథమికోన్నత, 26 ఉన్నత పాఠశాలలో మూజువాణి పద్ధతిలో విద్యా కమిటీ ఛైర్మెన్ లు, వైస్ ఛైర్మెన్ ల ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. ఎన్నికల సందర్భంగా సందర్భంగా కొన్ని పాఠశాలల్లో పోటీలు అనివార్యంగా మారే అవకాశాలు తలెత్తాయి. అనంతరం విద్యార్థుల తల్లితండ్రులే చర్చించుకొని ఛైర్మెన్, వైస్ చైర్మన్ లుగా కమిటీ సభ్యు లుగా ఏర్పడ్డారు. విద్యా కమిటీ నియామకాల పర్యవేక్షణ కోసం మండల తహసీల్దార్ పార్వతి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి గోవర్ధన, మండల విద్యాధికారులు ఎం. ఎస్. చంద్రశేఖర్, మురుగేష్ లు హాజరయ్యారు. విద్యా కమిటీల నియామకాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు సిబ్బంది అప్రమత్తంగా చర్యలు తీసుకున్నారు.

తల్లిపాలు వారోత్సవాలు సూపర్ సక్సెస్

ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి నాగరాజమ్మ, ఐసిడిఎస్ సూపర్వైజర్ భారతి

విశాలాంధ్ర-యర్రావారిపాళ్యం: తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి నాగరాజమ్మ నేతృత్వంలో మండ లంలోని అన్ని పంచాయతీ అంగన్వాడీ కేంద్రాలలో ఈ కార్యక్రమాలు చేపట్టారు. గురువారం నెరబైలు పంచాయతీ ఊట బావులపల్లెలో అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగరాజమ్మ హాజరయ్యారు. తల్లిపాలు బిడ్డలకు దివ్య ఔషధం అని, తల్లిపాల ప్రాముఖ్యతను బాలింతలకు వివరించారు. తల్లిపాలు బిడ్డకి టీకా వంటిదని, తల్లి ముర్రుపాలు బిడ్డలకు పట్టించడం ద్వారా బిడ్డలు సంపూర్ణ ఆరోగ్యాన్ని కలిగి ఉంటారని ఐసిడిఎస్ సూపర్వైజర్ భారతి అన్నారు.గత వారం రోజులుగా జరుగుతున్న తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అంగన్వాడీ టీచర్లకు, వర్కర్లకు,ఆరోగ్య సిబ్బందికి,బాలింతలకు ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరినీ నాగరాజమ్మ అభినందించారు.

రేషన్ డీలర్ల వ్యవస్థ పునరుద్ధరించడం పై హర్షం

విశాలాంధ్ర - గూడూరు : గత వైసిపి ప్రభుత్వంలో రేషన్ డీలర్ల వ్యవస్థ నిర్వీర్యం అయి పోయిందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మరల రేషన్ డీలర్ వ్యవస్థను పునరుద్ధరించడం సంతోషంగా ఉందని గూడూరు రేషన్ డీలర్ల అసోసియేషన్ నిర్వాహకులు రవి తెలిపారు. గూడూరు పట్టణంలో రేషన్ డీలర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో డీలర్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నిర్వాహకులు రవి మాట్లాడుతూ గతంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఉన్నప్పుడు రేషన్ డీలర్లకు కమిషన్ పెంచాలని ఆ తరువాత వచ్చిన వైసిపి ప్రభుత్వం రేషన్ డీలర్ వ్యవస్థను తొలగించి వాహనాలను ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. మరలా ఇప్పుడు చంద్రబాబు నాయుడు రేషన్ డీలర్ వ్యవస్థను పునరుద్ధరించినందుకు అసోసియేషన్ తరపున ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు.

ఉన్నత పాఠశాల యాజమాన్య కమిటీ చైర్ పర్సన్‌గా ఢిల్లీ బాయ్

విశాలాంధ్ర - గుడిపాల : గుడిపాల మండలంలోని నరహరి పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలలో మొత్తం 21 మంది సభ్యులను ఎన్నుకోగా ఇందులో టి ఆర్ ఢిల్లీ బాయ్ అని చైర్పర్సన్ గా టివిఎస్ సతీష్ వైస్ చైర్ పర్సన్ గాను ఎన్నుకోబడ్డారు పాఠశాల బాగోగుల కోసం సమిష్టి కృషి చేయాలని చైర్పర్సన్, వైస్ చైర్ పర్సన్ తో పాటు సభ్యులందరూ తీర్మానించడం జరిగింది, చైర్ పర్సన్ మాట్లాడుతూ స్కూలుకు హాజరయ్యే డ్రాప్ ఓట్లను తగ్గించడం, మధ్యాహ్నం భోజనం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచడం, పాఠశాల పరిశుభ్రత- పచ్చదనంపై శ్రద్ధ వహించడం మొదలైన విషయాలను గురించి ఈ సందర్భంగా చర్చించడం జరిగింది.

ఏపీ తెలుగు నాడు మెడికల్ మరియు హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడిగా శివరాజు

విశాలాంధ్ర- ఏర్పేడు: ఏర్పేడు పిహెచ్‌సిలో ముఖ్య ఆరోగ్య అధికారిగా పనిచేస్తున్న శివరాజు ఏపీ తెలుగు నాడు మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులుగా ఎన్నికయ్యారని ఒక ప్రకటనలో తెలిపారు . రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగరాజు ఆధ్వర్యంలో హెల్త్ మరియు మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ సమావేశం తిరుపతిలో జరిగిందని శివరాజ్ చెప్పారు. ఈ సమావేశంలో ఏర్పేడు లో పనిచేస్తున్న శివరాజును జిల్లా అధ్యక్షులుగా ఎంపిక చేశారని తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న వైద్యాధికారి మరియు పీహెచ్సీ సిబ్బంది పలువురు శివరాజును కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

నీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోండి

సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్యా సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి వేలన్ డిమాండ్

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్: నగిరి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో కొత్తగా ఎమ్మార్వో తీసుకున్న సందర్భంగా సిపిఐ పార్టీ మరియు ఏఐటీయూసీ ప్రతినిధులు బృందం సిపి పార్టీ పట్టణ కార్యదర్శి వేలన్ అధ్యక్షత తాసిల్దార్ కలవడం జరిగింది. అనంతరం నగిరి లో జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాని అరికట్టాలని కోరుతూ నగిరి చుట్టుపక్కల ఉన్న క్వారిలకు (మైనింగ్ మరియు మట్టి క్వారీలు) సంబంధించితనిఖీలునిర్వహించాలని కోరుతూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ పార్టీ నాయకులు మాట్లాడుతూ నగిరి లో ఇసుక అక్రమ రవాణా పైన సిపిఐ పార్టీ అనేక సంవత్సరాలుగా పోరాడుతున్నప్పటికీ ప్రభుత్వ అధికారులు పెడచెవిన పెడుతున్నాయి, ప్రభుత్వాలు మారినా నగరిలో ఇసుక అక్రమ రవాణా అరికట్టడంలో ప్రభుత్వ అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా ఉన్నది. కొత్తగా వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇసుక అక్రమన్ని అరికట్టతమని ఉచిత ఇసుక ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్తున్నారు, మన నగిరి ఎమ్మెల్యే యుతులు గాలి భాను ప్రకాష్ కూడా ఇసుక అక్రమ రవాణాన్నిఅరికట్టాలనిచెబుతున్నప్పటికీ నగిరి అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా ఉన్నది దీనివలన భవిష్యత్తులో ఇసుక తోడేయడం వలన నగిరి ప్రజానీకానికి నీటి ఎద్దడి ఏర్పడే ప్రమాదం ఉందని సిపిఐ పార్టీ మొదటి నుంచి చెప్తున్నది ఇప్పటికైనా ఆ విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. గురువారం నగిరి లో ఉన్న క్వారిలు మైనింగ్ మరియు మట్టి క్వారీల పైన ప్రభుత్వం కేటాయించిన హద్దులు మేరకే క్వారీలు నడుస్తున్నా యా లేక ప్రభుత్వ కేటాయించిన విస్తీర్ణం కన్నా ఎక్కువ వాడుకుంటున్నారా వాటిపైన సర్వేలు చేయాలని ప్రభుత్వం ఇచ్చిన విస్తీర్ణం కంటే ఆదనంగా తీసి ఉంటే వాళ్ల దగ్గర నుంచి పెనాల్టీ రూపంలో కట్టించే విధంగా చర్యలు తీసుకోవాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేస్తున్నది. ఇప్పటికైనా అన్ని క్వారిలను సర్వే చేయాలని కోరుతున్నాము. అనంతరం నగిరి తాసిల్దార్ మాట్లాడుతూ దీనిపైన సంబంధించిన అధికారులు మరియు క్వారీ యజమానులతో చర్చించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి వేలన్ సిపిఐ పార్టీ నాయకులు భాషా విజయ్ కుమార్ శేఖర్ రాజేంద్ర ఏఐటీయూసీ నాయకులు మురళి సిరావుద్దీన్ ఏసుదాసు వరదరాజులు తదితరులు పాల్గొన్నారు.

యాజమాన్య కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-గంగాధర నెల్లూరు: మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు గురువారం జరిగాయి. మండలంలోని తూగుండ్రం పంచాయతీ తూగుండ్రం ఉన్నత ప్రాథమిక పాఠశాలలో యాజమాన్య కమిటీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలు ప్రధానోపాధ్యాయులు రాజేంద్ర నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు. ఏకగ్రీవంగా ఈ ఎన్నికలు జరిగాయి. స్కూల్ కమిటీ కమిటీ చైర్మన్ కే.సుధాకర్, వైస్ చైర్మన్ సుప్రియను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో టీచర్లు, మాజీ సర్పంచ్ నియాజ్‌అలి, మాజీ స్కూల్ కమిటీ చైర్మన్ జీవరత్నం, నీరజాక్షులరెడ్డి, శాంత్ కుమార్, శంకర్, సంపత్, రాఘవేంద్ర, పాల్గొన్నారు.

వెంకటగిరి-తిరుపతి నూతన బస్సులు ప్రారంభం

విశాలాంధ్ర-వెంకటగిరి: వెంకటగిరి పట్టణములోని డిపో నందు ప్రయాణికుల సౌకర్యార్థం వెంకటగిరి-తిరుపతి మార్గమునకు నూతన బస్సులను వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ మరియు రాష్ట్ర కార్యదర్శి గంగోడు నాగేశ్వరరావు ప్రారంభించారు. త్వరలోనే తెలుగుదేశం ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అందిస్తామని ఈ అవకాశాన్ని మహిళలు అందరు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటగిరి పట్టణ మరియు రూరల్ మండల అధ్యక్షులు, తిరుపతి పార్లమెంట్, రాష్ట్ర, పట్టణ, యువత, ఐటీడీపీ, మహిళ అనుబంధ కమిటీ సభ్యులు, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వసతి గృహాల్లో విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: నిరుపేద వర్గాలకు చెందిన వారి పిల్లలు తల్లిదండ్రులను విడిచి చదువుకునేందుకు వసతి గృహాల్లో ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహంలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు సంక్షేమ అధికారులు తల్లిదండ్రులు అని వసతి గృహ అధికారి సిగ్గుమాల రామయ్య పేర్కొన్నారు. మండల కేంద్రంలోని వెనుకబడిన తరగతుల సమక్షేమ వసతి గృహంలో గురువారం విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వసతి గృహ అధికారి సింగమాల రామయ్య తల్లిదండ్రులతో మాట్లాడుతూ విద్యార్థులు విద్యావనత కోసం తల్లిదండ్రులను విడిచి వసతి గృహాలలో చదువుతున్నారు. వసతి గృహంలో ఉన్న సమస్యలను తల్లిదండ్రులకు విద్యార్థులు వెల్లడించినప్పుడే వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తాయన్నారు, సంక్షేమ అధికారులే తల్లిదండ్రులని విద్యార్థుల పట్ల ఆప్యాయత మెలిగి వారితో సర్వ కల్పించి ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపడం వలన విద్యార్థులు ఆరోగ్యంగ ఉంటారన్నారు, అటు పాఠశాలలోనూ ఇటు వసతి గృహాలను విద్యార్థులు ఉపాధ్యాయులను అధికారులతో వెలుగుతూ ఉంటారు సెలవు దినాలలో తల్లిదండ్రులు శ్రద్ధ చూపితే బిడ్డల భవిష్యత్తు దోహదపడుతుందన్నారు. వసతి గృహాల్లో ఉద్యోగులు ఆరోగ్యం పట్ల అత్యంత శ్రద్ధ చూపుతూ వారి విద్యాసార్థకత నెరవేర్చడానికి ప్రత్యేక ప్రణాళికతో భవిష్యత్తు పునాది వేస్తున్నామన్నారు, ఆశతి గృహాల్లో విద్యార్థులకు అందించే ఆహారంలో మెనూ ప్రకారం వారికి అందిస్తున్నామన్నారు, ఆహ్లాదకరమైన వాతావరణం తో పాటు మానసిక వికాసం కలిగి ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు ప్రభుత్వం

విద్యార్థులకు ప్రాథమిక స్థాయి నుండి సాంకేతిక పరమైన విద్యను అందించాలని ఉద్దేశంతో వారికి నైపుణ్య దిశగా విద్యను బోధిస్తున్నామన్నారు. పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేకంగా వస్తే గృహంలో నియమించిన ట్యూటర్ సమయపాలనతో నైపుణ్య వంతులుగా తీర్చిదిద్దే విధంగా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు రానున్న పదవ తరగతి పరీక్షలకు ప్రాథమిక స్థాయి నుంచి విద్యాబోధనపై ప్రత్యేక శ్రద్ధతో పరిటాల రాబట్టడానికి ట్యూటర్ల ద్వారా కృషి చేస్తున్నామని వెల్లడించారు.

ప్రశాంతంగా ఎస్ఎంసి ఎన్నికలు

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: కొత్తగా ఏర్పడిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలను ప్రశాంతంగా గురువారం నిర్వహించు టకు విద్యాశాఖ అధికారులు ఏర్పాట్లు చేశారు. మండలంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, జిల్లా పరిషత్ ఉన్నత ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి వైపు నడిపించుటకు ప్రత్యేకంగా పాఠశాలలో యాజమాన్య కమిటీ ఎన్నికలు నిర్వహించుటకు ప్రాణాలకు ఏర్పాటు చేశారు. ఈ మేరకు ప్రతి పాఠశాలలో పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు జరిగాయి. ఎస్ఎంసి ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించేందుకు తెలియ కాన్ఫరెన్స్ ద్వారా మండల విద్యాశాఖ అధికారులు ప్రధానోపాధ్యాయులకు మార్గదర్శకం చేశారు, ఎస్ఎంసి ఎన్నికలలో ప్రతి తరగతి నుంచి ముగ్గురేసి సభ్యులను ముందుగా ఎన్నుకుంటారు. వీరులు ఇద్దరు మహిళలు తప్పనిసరిగా ఉండాలి, మధ్యాహ్నం 1:30 గంటల నుంచి కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు నిర్వహణ జరిగింది. మధ్యాహ్నం 2 గంటలకు చైర్మన్, వైస్ చైర్మన్ లు ప్రమాణ స్వీకారం చేశారు, ఎన్నికైన కమిటీ వారు మొదటి కమిటీ సమావేశం ఏర్పాటు చేసి పాఠశాల అభివృద్ధి ప్రణాళిక పై సమావేశం నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియ అంతా విద్యా శాఖ వారు జారీ చేసిన పత్రాలను పూర్తి చేసి ఎంఈఓ లకు అందజేశారు. మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓటింగ్ ద్వారా కే.లక్ష్మి, జి.చెంగయ్య లను ఎన్నుకున్నారు. కల్లివెట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చైర్మన్ వెంకటమ్మ, వైస్ చైర్మన్ గా మున స్వామి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పల్లమాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చైర్మన్ హరిబాబు, వైస్ చైర్మన్ మధుబాల, నెలవాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాగరాజు, కే.సుకన్య, లను పార్లపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చైర్మన్ గా పి వరలక్ష్మి , వైస్ చైర్మన్ గా కె రంగయ్యలను ఎన్నుకున్నారు. మండలంలోని మొత్తం 62 పాఠశాలలో పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు జరిగాయి. పాఠశాల కమిటీ నాయకులుగా ఎన్నికైన వారిని తెలుగుదేశం పార్టీ నాయకులు వారికి అభినందనలు తెలియజేశారు

విద్య రహస్యంగా దాచిపెట్టిన ధనం

విశాలాంధ్ర-ఏర్పేడు: విద్య రహస్యంగా దాచిపెట్టిన ధనము అని, విద్యను ఎవరు దొంగిలించలేరని జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి అంజూరు చక్రధర్ అన్నారు. ఏర్పేడు మండలం మునలిపేట పంచాయతీ బత్తినయ్య ఎస్టీ కాలనీలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు గురువారం తన పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు విద్యాసామగ్రిని అంది అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. సుమారు 70 మంది విద్యార్థులకు ఆయన ఉచితంగా విద్యాసామగ్రిని అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నాగరాణి మాజీ సర్పంచ్ గీతా మనోహర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

మండలంలో సజావుగా ఎస్ఎంసి ఎన్నికలు

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు మండలంలో 67 పాఠశాలలో గురువారం జరిగిన ఎస్ఎంసి ఎన్నికలు సజావుగా ముగిసింది. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు నిర్వహించారు. పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించడానికి అవసరమైన చర్యలను మండల విద్యాశాఖ అధికారి రవి చేపట్టారు.ఇందులో భాగంగానే ఉదయం ఏడు నుంచి మధ్యాహ్నం ఒక గంట వరకు ఎస్ఎంసి ఎన్నికలు నిర్వహించడం జరిగింది.ఒక్కో తరగతికి ముగ్గురు సభ్యులను ఎన్నుకోగా ఇందులో ఒకరు పురుషులు,ఇద్దరు మహిళలు ఉన్నట్టు అధికారులు పాల్గొన్నారు. సభ్యుల ఎన్నిక అనంతరం పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక, సభ్యుల ప్రమాణం చేశారు. ఈ నేపథ్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల కళాశాలలో ప్రిన్సిపాల్ ప్రసూన ఆధ్వర్యంలో, పరిశీలకులు ప్రకాష్ పర్యవేక్షణలో కమిటీ ఎన్నికలు జరిగింది. చైర్మన్గా సురేఖ, వైస్ చైర్మన్గా రేణుక ఎన్నికయ్యారు. అలాగే మదనంబేడు జడ్పీ ఉన్నత పాఠశాల చైర్మన్, వైస్ చైర్మన్గా మునుస్వామి, శివరంజని, దాసుకుప్పం జడ్పీ హైస్కూల్లో పరుశురాం, రేఖ, రాజగోపాలపురం జడ్పీ హైస్కూల్లో లావణ్య, చంద్రయ్య, మాదనపాలెం జడ్పీ హైస్కూల్లో గిరి, రేణుక, పుదుకుప్పం జడ్పీ తమిళ హైస్కూల్లో కన్నియమ్మ, ముత్తుమారి, ఇరుగులం జడ్పీ హైస్కూల్లో పచ్చేంద్రబాబు, గౌరీ, సత్యవేడు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో నందిని, బోసుబాబు, బాలికల ఉన్నత పాఠశాలలో రేఖ, కిరణ్, పివిపురం జడ్పీ హైస్కూల్లో వెంకటేష్, రేవతి, సత్యవేడు ముత్యాల దాసు ప్రాథమిక ఉన్నత పాఠశాలలో కరుణాకర్, ఝాన్సీ, కన్నవరం ప్రాథమికోన్నత పాఠశాలలో కుమార్, భవాని, అలిమేలు మంగాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో కోకిల, దేశమ్మ, విఆర్ కండ్రిగ ప్రాథమిక పాఠశాలలో రాజేంద్ర, ఆశ, అల్లప్ప గుంటలో కుమారి, భాస్కర్, అమ్మాకంలో ధనశేఖర్, యామిని, జడేరి ప్రాథమిక పాఠశాలలో వాణి, సతీష్ కుమార్ తదితరులు ఎన్నికయ్యారు.ఎన్నికైన పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులతో ప్రధానోపాధ్యాయులు తొలి సమావేశం కూడా నిర్వహించారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం అధికారం చేపట్టగానే పాఠశాలలో ఎస్ఎంసి ఎన్నికలను నిర్వహించింది.

ముచ్చివోలు ఉన్నత పాఠశాల చైర్మన్గా మునిరామయ్య

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలం ముచ్చివోలు ఉన్నత పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ గా మునిరామయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముచ్చివోలు ఉన్నత పాఠశాలలో గురువారం పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు ప్రధానోపాధ్యాయులు రమేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. చైర్మన్ గా మునిరామయ్య, వైస్ చైర్మన్ గా లావణ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ముని రామయ్య మాట్లాడుతూ... పాఠశాల అభివృద్ధికి తమ కమిటీ తమ శక్తి మేరకు కృషి చేస్తుందన్నారు. పాఠశాల అభివృద్ధికి అందరి సహకారం తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నరసయ్య, కృష్ణమనాయుడు, పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

డిపో మేనేజర్ నిర్లక్ష్య వైఖరి వీడనాడాలి

ఎన్ఎంయుఏ స్టేట్ సెక్రెటరీ చెంచులయ్య

విశాలాంధ్ర-గూడూరు: ఆర్టీసీ కార్మికుల పట్ల డిపో మేనేజర్లు నిర్లక్ష్యంగా ఉన్నారని అసభ్య పదజాలంతో దూషిస్తున్నారని ఉన్నతాధికారులు ఇటువంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేపడతామని నేషనల్ మజ్దూర్ యూనియన్ అసోసియేషన్ స్టేట్ సెక్రటరీ చెంచులయ్య తెలిపారు. గూడూరు ఆర్టీసీ డిపో ఎదుట ఎన్ఎంయుఏ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ స్టేట్ సెక్రటరీ చెంచులయ్య మాట్లాడుతూ కార్మికుల పట్ల డిపో మేనేజర్లు నిర్లక్ష్యంగా ఉన్నారని మహిళలకు నెలలో మూడు రోజుల సెలవు ఇవ్వడంలేదని సమస్యలపై మాట్లాడడానికి వెళ్లిన కార్మికులపై దురుసుగా మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల పట్ల డిపో మేనేజర్లు స్నేహపూర్వకంగా ఉండాలని ఉన్నతాధికారులు స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్చేశారు. కార్యక్రమంలో శేఖర్, వెంకయ్య, శ్రావణ్, ఎస్.కె.భాష, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎస్ఎంసి చైర్మన్గా షేక్ సందాని

విశాలాంధ్ర-కార్వేటినగరం: కార్వేటినగరం లోని ఆర్ఏస్ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన ఎస్.ఎం.సి ఎన్నికలలో స్కూల్ చైర్మన్గా షేక్ సందాని, వైస్ చైర్మన్గా సి.సరిత ఎన్నికైనట్లు హెచ్ఎం కోటేశ్వరరావు తెలిపారు. అదేవిధంగా కేఎం పురం ఉన్నత పాఠశాలలో జరిగిన ఎన్నికలలో స్కూల్ చైర్మన్గా పట్టేం. బాలాజీ, వైస్ చైర్మన్గా రేఖ ఎన్నికైనట్లు పాఠశాల హెచ్ఎం సునీత తెలిపారు. టికెఎం పేట ఉన్నత పాఠశాల స్కూల్ చైర్మన్గా కె.వెంకటరాముడు, వైస్ చైర్మన్గా బి.లక్ష్మిదేవి ఎన్నికైనట్లు హెచ్ఎం పేర్కొన్నారు.అదే విధంగా ఆర్కెవిబి పేట చైర్మన్ గా సాంబశివ ఆచారి ఎన్నికైనట్లు హెచ్చం తెలిపారు. వీరంతా ఆయా పాఠశాలలో అభివృ ద్ధికి కృషి చేయాలని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ విజయ్ కుమార్, రవియాదవ్, ఉమా శంకర్, దామోదరం, విక్రమ్, మునిరాజు, తదితరులు పాల్గొన్నారు.

నా భూమి ప్రహరీ గోడ కూల్చివేసిన వారిపై చర్యలు చేపట్టండి!

విశాలాంధ్ర-పుంగనూరు: చిత్తూరు జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షులు హేమ చంద్ర తన భూమి ప్రహరీ గోడ టిడిపికి చెందినవారు కూల్చి వేసినారని తన భూమి వద్ద గురువారం రోజున విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుంగనూరు మండలంలోని బీమ్గానిపల్లి పంచాయతీ పరిధిలో బైపాస్ రోడ్డు సర్కిల్లో 2019లో వెంకటరమణ రత్నమ్మ నవీన్ పవిత్ర అనే వారి నుండి 36 85 డాక్యుమెంట్ ప్రకారం భూమి కొనుగోలు చేయడం జరిగిందన్నారు అక్కడ బైపాస్ రోడ్డు గతంలో రాగా నేషనల్ హైవే నుండి మా భూమి వరకు200 మీటర్లు భూమి ఉండేదన్నారు ఎన్నో ఏళ్లుగా నాకు భూమి అమ్మిన వారు సాగు చేసుకునే వారన్నారు బైపాస్ రోడ్డు రావడంతో నష్టపరిహారం ఇవ్వాలని అడిగినప్పటికీ నేషనల్ హైవే వారు మీ భూమి వరకు రోడ్డు వేయడం జరుగుతున్నారు మీ భూమిని తీసుకునే ప్రసక్తి లేదని తెలియజేశారు అన్నారు అప్పుడు మేము ప్రజల సంక్షేమం కోసం రోడ్డు వేసేటప్పుడు సహకరించాలని ఉద్దేశంతో ప్రభుత్వానికి ఇబ్బంది పెట్టకుండా సహకరించామన్నారు కానీ ఇప్పుడు నా భూమి చదును చేసుకుని డెవలప్ చేసుకుని విక్రయించడం కొరకు నా భూమి చుట్టూ ప్రహరీ గోడ ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు కానీ తెలుగుదేశం పార్టీలో గతంలో నాపైన ఎంపీటీసీగా పోటీ చేసి ఓడిపోయిన గంగులప్పా అనే వ్యక్తి కక్షపూరితంగా నా భూమి పైకి రెవెన్యూ అధికారులను తీసుకొని రావడం జరిగింది అన్నారు రెవెన్యూ అధికారులు వచ్చి సర్వే చేసి సరిహద్దులు చూపించిన తర్వాత మమ్మలను ప్లాట్లు వేసుకోవాలని సూచించారన్నారు దానికి మేము సహకరిస్తూ మీరు ఎప్పుడైనా సరే సర్వే చేయాలనుకుంటే నాకు ఒక నోటీస్ గాని ఫోను ద్వారా గాని సమాచారం ఇచ్చి సర్వే చేసి ఏదైనా ఆక్రమణకు నేను పాల్పడి ఉంటే వాటిని తొలగించాలని రెవెన్యూ అధికారులు సూచించానన్నారు కానీ ఎలాంటి నోటీసు గానీ సమాచారం గానీ ఇవ్వకుండా ఈరోజు 372 -4 సర్వే నంబర్ లో ఉన్న నా భూమి ప్రహరీ గోడను ఏ అధికారి లేకుండా టిడిపి పార్టీకి చెందిన గంగులప్ప నేతృత్వంలో టిడిపి నాయకుల ఆధ్వర్యంలో వైసీపీ మాజీ ఎంపీటీసీ హేమచంద్ర అను నాపై కక్షపూరితంగా జెసిబి సహాయంతో ప్రహరీ గోడను ధ్వంసం చేసి నా భూమిలో కాలువ లోడి మా భూమిలోకి పోనివ్వకుండా చేయడం జరిగిందన్నారు ఇది ముమ్మాటికి కక్షపూరితంగా నాపై దుర్మార్గమని చర్య చేపట్టారన్నారు ఇలాంటి ఘటనలు చేయడం వలన పుంగనూరు ప్రాంతంలో భూములు కొనడానికి అమ్మడానికిగాని ఎవరు ముందుకు రాక భయపడుతు న్నారన్నారు ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని మాకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు నేను ఒక బడుగు బలహీన వర్గానికి చెందిన నేత కావడంతో నాపై కుట్ర జరిగిందన్నారు ప్రభుత్వ అధికారులు వచ్చి ఏదైనా అక్రమాలు ఉంటే నీగ్గు తేల్చాలి గాని ఇలాంటి వ్యక్తిగత కవింపు చర్యలు కు పాల్పడం భావ్యం కాదన్నారు.

ప్రతిభ కనబరచిన విద్యార్థులకు సన్మానం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలం తొండమనాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులను గురువారం సన్మానించారు. అదేవిధంగా 590 మార్కులతో మొదటి స్థానంలో నిలిచిన జి.యోగేష్కు రూ.5,116లు, 589 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచిన సి.అభిలాష్కు రూ.5,106, 580 మార్కులతో మూడవ స్థానంలో నిలిచిన టి.దేవికి రూ.5,006లు నగదు బహుమతి అందజేయడంతో పాటు దుశ్శాలువతో సన్మానించి జ్ఞాపిక అందజేశారు. పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు సి.సుజాత సహకారంతో విద్యార్థులకు వీటిని అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటీ అధ్యక్షులు టి.అచ్యుతయ్య, వైస్ చైర్ పర్సన్ డి. జై భున్నిసా బేగం, గ్రామ పెద్ద శివారెడ్డి, ప్రధానోపాధ్యాయులు జి. కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ ఆదివాసి గిరిజన దినోత్సవాన్ని జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్: పుత్తూరు ప్రపంచ ఆదివాసి గిరిజన దినోత్సవంను 9 తేదీ శుక్రవారం తిరుపతిలో బహిరంగ సమావేశం జరుగుతుంది. సమావేశాన్ని జయప్రదం చేయండి. చిత్తూరు పార్లమెంటరీ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎం చెంచయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం ఉదయం 9 గంటలకు తిరుపతి పట్నం నందు గిరిజన భవనంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రపంచ ఆదివాసి దినోత్సవంను అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు కావున నగిరి నియోజకవర్గం మరియు పుత్తూరు మున్సిపాలిటీ మరియు గ్రామాల గిరిజన సోదర సోదరీమణులు. సమావేశంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన తెలిపారు.

చింతవరం విద్యాకమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-చిల్లకూరు: మండలపరిధిలోని చింతవరం జిల్లాప్రజాపరిషత్ ఉన్నతపాఠశాల విద్యాకమిటీ ఛైర్మెన్‌గా జోగి అంకారావు మరియు మొగిలిగుంట వరలక్ష్మి వైస్ ఛైర్మెన్గా ఎన్నిక కావడం జరిగింది. చింతవరం యంపిటీసి మాధవి ఉపసర్పంచ్ మొగలి గుంట రవి, విద్యార్ధుల తల్లి తండ్రులు తదితరులు హర్షం వ్యక్తం చేసారు.

వయనాడు వరద బాధితులకు వామపక్షలు విరాళ సేకరణ

విశాలాంధ్ర-నాయుడుపేట: నాయుడుపేట పట్టణంనందు కమ్యూనిస్టు కార్యకర్తలు, కేరళ వరద బాధితులకు సహాయ సహాయార్థం గురువారం విరాళాలను సేకరించారు. వయనాడు ప్రాంతం భారీ వర్షాలతో అతలాకుతలమైన విషయం తెలిసిందే. వరద ప్రభావంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పాలైనారు. ఇల్లు, పంటలు మూగజీవాలు వరదలో కొట్టుకుపోయినాయి. దిక్కుతోచని స్థితిలో ఉన్నవారిని ఆదుకోవడానికి మంచి మనసుతో, కమ్యూనిస్టు సోదరులు విరాళాలను సేకరించారు. ఈ విరాళాలను కేరళ ప్రాంత ప్రజలకు పంపనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ముకుంద, ఉదయకుమార్, ఎస్ఎఫ్ఐ వరప్రసాద్ మనోజ్ కుమార్, సిఐటియు సభ్యులు పోలమ్మ, రాణమ్మ, రాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

గాజులపల్లి, సంగవరం విద్యాకమిటీలు ఎన్నిక

విశాలాంధ్ర-బాలాయపల్లి: బాలాయపల్లి మండలం పరిధిలోని గాజులపల్లి, సంగవరం గ్రామంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో నూతన విద్యా కమిటీ చైర్మన్‌ని గురువారం ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గాజులపల్లి లో చైర్మన్ గా దాసరి సురేంద్ర వైస్ చైర్మన్ గా కనుపూరు మల్లీశ్వరి ని ఎన్నుకున్నారు. సంగవరం లో చైర్మన్ గా పూసల దివ్య, వైస్ చైర్మన్ గా తుపాకుల చెంచయ్య ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్ లను, బాలాయపల్లి తెలుగు యువత మండలాధ్యక్షులు దాసరి కోటేశ్వరరావు, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి కూను శ్రీహరిలు అభినందనలు తెలిపారు.

రోడ్డు ప్రమాద బాధితులకు అన్ని విధాల ఆదుకుంటాం

విశాలాంధ్ర- వరదయ్యపాలెం: బుధవారం సాయంత్రం భాకరాపేట ఘాట్ వద్ద ధాన్యం లారీ బోల్తా ఘటనలో వరదయ్యపాలెం మండలం కళత్తూరుకు చెందిన నవీన్ (28)మృతి చెందగా, అదే గ్రామానికి చెందిన మరో ఆరు మంది కూలీలు తీవ్ర గాయాలై తిరుపతి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. సమాచారం అందుకున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం గురువారం ఉదయం హుటాహుటిన ఆసుపత్రికి చేరుకున్నారు. డిఎంహెచ్ఓ శ్రీహరితో కలిసి ఆసుపత్రిలో గాయపడిన మల్లిఖార్జునయ్య, శేఖర్, మణిభూషణ్, వెంకటేష్, మణి, బాలయ్యలను పరామర్శించారు. ఇందులో మల్లిఖార్జునయ్య పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే రుయా వైద్యాధికారులు సూచించారు.

నవీన్ మరణం నన్ను కలచివేసింది: ఎమ్మెల్యే

ప్రమాదంలో మృతి చెందిన నవీన్ మరణం తనను తీవ్రంగా కలిసిందని ఎమ్మెల్యే ఆదిమూలం ఆవేదన వ్యక్తం చేశారు. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం అన్నీ విధాలుగా ఆదుకునేలా చర్యలు తీసుకుంటామని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిస్తామని భరోసా కల్పించారు.

రేపు విద్యుత్ అంతరానికి ప్రజల సహకరించాలి

విశాలాంధ్ర-వరదయ్యపాలెం: తిరుపతి జిల్లా వరదయ్య పాలెం మండలం బత్తల వాళ్ళం పంచాయతీ గ్రామం కు 9వ తేదీన విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు స్థానిక విద్యుత్ శాఖ ఇంచార్జ్ ఏఈ శివప్రసాద్ పేర్కొన్నారు. బత్తల వాళ్ళం పంచాయతీ మరమ్మతు, విద్యుత్ పోల్స్ వద్ద చెట్లు తొలగింపు వంటి పనులకు గాను శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. దీన్ని గమనించి వినియోగదారులు విద్యుత్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు.

రేణిగుంట మండలంలో పాఠశాల విద్యా కమిటీల ఎన్నిక

విశాలాంధ్ర-రేణిగుంట: విద్య కమిటీలకు ఎటువంటి రాజకీయ ప్రమేయం లేకుండా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరిగినాయి. రేణిగుంట మండలంలోని 66 ప్రాథమిక, ప్రాథమిక ఉన్నత, ఉన్నత పాఠశాలలకు విద్యా కమిటీలను ఎన్నుకున్నారు. ఒక్కొక్క తరగతికి ముగ్గురు చొప్పున విద్యార్థులను చేతులెత్తి మూజువాని ఓటు ద్వారా ఎన్నుకోవడం జరిగినది.ముగ్గురేసి విద్యార్థులతో 15 మంది కలిసి ఒకరిని ఎన్నుకోవడం జరిగింది. రేణిగుంట పట్టణము,కరకంబాడి పంచాయతీ, తారకరామా నగర్ లలో పోలీస్ వారి సహకారంతో ప్రశాంతమైన వాతావరణంలో విద్యా కమిటీలను ఎన్నుకోవడం జరిగింది.

కార్యకర్తల కృషిని జీవితంలో మరువను

చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని

విశాలాంధ్ర-పాకాల: తాను ఎమ్మెల్యేగా గెలవడానికి ఎన్నో అవమానాలను ఎదుర్కొని, కష్టాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన కార్యకర్తల కృషిని జీవితంలో ఎప్పటికీ మరువలేనని చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని పేర్కొన్నారు. గురువారం పాకాల మండలం, కె.ఒడ్డేపల్లి పంచాయితీ, బొల్లినేని రామయ్య గారి పల్లెలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పండగ వాతావరణంలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. వీరి ఆహ్వానం మేరకు గ్రామానికి చేరుకున్న తమ నాయకుడిని మంగళ వాయిద్యాలతో, డ్రమ్స్ వాయిస్తూ టపాకాయలు కాలుస్తూ మహిళలు మంగళహారతులతో దిష్టి తీసి గ్రామంలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే నాని ప్రతి ఒక్కరిని పేరుపేరునా పలకరిస్తూ ఆత్మీయ సమావేశం వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా పులివర్తి నాని మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా, గ్రామాల అభివృద్ధికి కృషి చేద్దామంటూ గ్రామస్తులకు పిలుపునిచ్చారు. రాష్ట్రం లోటు బడ్జెట్లో ఉండడంతో కొన్ని పనులు ఆలస్యం అవుతున్నాయని నెల రోజుల వ్యవధిలో అన్ని చక్కబడతాయని తెలిపారు. గ్రామస్తులు తెలిపిన సమస్యలపై స్పందిస్తూ అధికారులతో ఇప్పటికే మాట్లాడడం జరిగిందని, అతి తొందరలోనే సమస్యలు పరిష్కార మవుతాయన్నారు. త్రాగు నీరు, మురుగునీటి కాలువలు, బోర్లు, పరిశుభ్రత వంటి సమస్యలను మొదటి ప్రాధాన్యతగా పరిష్కరించడం జరుగుతుందన్నారు. పార్టీలకు అతీతంగా కలిసిమెలిసి గ్రామాలలో అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఎన్నికల సమయంలో నాయకులు, కార్యకర్తలు చేసిన కృషిని మరువలేనని ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మదనమోహన్ చౌదరి చంద్రగిరి నియోజకవర్గ తెలుగుమహిళ అధ్యక్షురాలు కే సావిత్రి, సర్పంచ్ వరలక్ష్మి, విశ్రాంత తహసిల్దార్ రమేష్ లతోపాటు అధిక సంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సూక్ష్మ తుంపర పరికరాల కోసం దరఖాస్తులు

విశాలాంధ్ర-గుడిపాల: సూక్ష్మ తుంపర బిందు సేద్యం పరికరాల కోసం మండలంలోని రైతులు రైతు సేవా కేంద్రాలలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఏపీఎంఐపి సతీష్ కోరారు ఈ పరికరాలు కావలసిన రైతులు తమ ఆధార్ కార్డు పట్టాదారు పాస్ పుస్తకం బ్యాంక్ బుక్ జిరాక్స్ కాపీలు తీసుకువెళ్లి రైతు సేవా కేంద్రాలలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని అన్నారు ఐదు ఎకరా ఐదు ఎకరాల అంతకంటే తక్కువ భూమి ఉన్న రైతులకు 90 శాతం ఐదు నుండి పది ఎకరాలు కలిగిన రైతులకు 70 శాతంతో రాయితీని ప్రభుత్వం కల్పిస్తుందని వివరించారు అదేవిధంగా స్ప్రింక్లర్ లు కావలసిన రైతులు కూడా ఐదు ఎకరాల లోపు భూమి కలిగిన రైతులకు 55 శాతం ఐదు నుండి పది ఎకరాల లోపు భూమి కలిగిన రైతులకు 45 శాతం రాయితీ ప్రభుత్వం అందిస్తుందని అవసరమైన రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో విఏఏ తులసి రెడ్డి రైతులు పాల్గొన్నారు.

కార్మిక పరిషత్ జిల్లా కార్యవర్గం ఏర్పాటు

విశాలాంధ్ర-చిత్తూరు: జిల్లా కార్మిక పరిషత్ టిఎన్‌టియుసి అనుబంధం విభాగానికి జిల్లా కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికయింది. కడప జోనల్ సెక్రెటరీ పురుషోత్తం ఆధ్వర్యంలో ఎన్నికల నిర్వహిం చారు. ఇందులో కార్మిక పరిషత్ జిల్లా అధ్యక్షులుగా రవికుమార్ కార్యదర్శిగా ప్రసాద్ కార్యవర్గ సభ్యులుగా మాధవి చంగల్ రాయన్ బాబు, శేఖర్ ఏఎన్.బాబు, ప్రసాద్ హేమాద్రి ఇరసయ్య ఎన్నికయ్యారు.

ప్రతి సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి

విశాలాంధ్ర-చిత్తూరు: డయల్ యువర్ ఎమ్మె ల్యే కార్యక్రమంలో ప్రజ ల నుంచి అందే విన తులు, ఫిర్యాదులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలిం చి పరిష్కరించేందుకు కృషి చేయాలని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. గురువారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమంలో ఎమ్మెల్యే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. నియోజకవర్గ ప్రజలు తమ సమస్యలను ఫోన్లో ఎమ్మెల్యేకు వివరించారు. ప్రజల వినతులు, ఫిర్యాదులను ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ విని నమోదు చేసుకున్నారు. కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో మాట్లాడారు. డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమంలో అందిన ప్రతి ఒక్క వినతి, ఫిర్యాదును సంబంధిత అధికారులు పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో సహాయ కమిషనర్ రామకృష్ణుడు, ఎంహెచ్వో డా. అనిల్ కుమార్ నాయక్, మేనేజర్ గోపాలకృష్ణ వర్మ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

స్కూల్ ఛైర్మన్‌గా ఎన్‌పీ శంకర్ ఏకగ్రీవ ఎన్నిక

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గేట్ పుత్తూరు నందు ఈ రోజు తల్లిదండ్రులందరూ హాజరై పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు నిర్వహించినారు. పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలలో ఎన్.పి.శంకర్ పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైనారు. అలాగే వైస్ చైర్మన్‌గా ఎమ్. సలోమి ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జే.వేములు ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు హాజరైనారు. మండల విద్యాశాఖ అధికారి బి.తిరుమల రాజు ఈ కార్యక్రమంలో పాల్గొని పాఠశాల యాజమాన్య కమిటీ భాధ్యతలను గురించి వివరించారు. విద్యార్థుల విద్యార్థి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

కోటేశ్వరరావుకు సన్మానం

విశాలాంధ్ర-ఏర్పేడు: ఏర్పేడు మండలం మేర్లపాక పంచాయతీ కొత్త కండ్రిగ గ్రామానికి చెందిన తోటకూర కోటేశ్వరరావు ఏపీ సచివాలయం వార్డు సమైక్య రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా వారి స్వగ్రామం నందు గురువారం ఆయనను ఘనంగా సన్మానించారు. వేర్లపాక సర్పంచ్ గంగాధర్ ఏర్పేడు ఎంపీటీసీ సభ్యులు భరత్ కుమార్‌ల ఆధ్వర్యంలో గ్రామస్తులు ఆయనను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా పలువురు ఆయనను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మస్తాన్, హరినాథ్ రెడ్డి, వెంకట్ రమణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వేపంజేరి జడ్పీ హైస్కూల్లో యాజమాన్య కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-గంగాధర నెల్లూరు: వేపంజేరి గ్రామపంచాయతీ ఉన్నత పాఠశాల జరిగిన పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ ప్రధానోపాధ్యాయులు మురళీకృష్ణ అధ్యక్షతన చైర్మన్ బాలాజీ రెడ్డి, వైస్ చైర్మన్ కే.రూబీ ఎన్నుకోబడినారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రాజేంద్ర శెట్టి, కృష్ణారెడ్డి, పద్మనాభ రెడ్డి, వెంకటేష్ రెడ్డి, దేవదాస్ రెడ్డి, మురుగేష్, హరిప్రసాద్, నారాయణస్వామి బాలాజీ వరదరాజు రెడ్డి తిరుమల బిజెపి మునిరాజులు సాంబశివరెడ్డి బిజెపి కార్యకర్త కృష్ణమూర్తి ఈ సమావేశంలో పాఠశాల బృందము విద్యార్థి తల్లిదండ్రులు ప్రతి ఒక్కరు పాల్గొని ఈ యొక్క సభను జయప్రదం చేయడం జరిగింది

జవాబుదారీతనంతో విధులు నిర్వహించండి

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు : సచివాలయ సిబ్బందికి దిశానిర్దేశం చేసిన కమిషనర్ ఎన్.మౌర్య

విశాలాంధ్ర - తిరుపతి : ప్రజల పట్ల జవాబుదారీతనంతో విధులు నిర్వహించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య సచివాలయ సిబ్బందిని హెచ్చరించారు. నగరపాలక సంస్థ పరిధిలోని సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న అమెనిటీ సెక్రటరీ లు, శానిటరీ సెక్రటరీ లు, టౌన్ ప్లానింగ్ సెక్రటరీ, హెల్త్ సెక్రటరీలతో పాటు ఆయా విభాగాల అధిపతులతో గురువారం కచ్చపి ఆడిటోరియంలో కమిషనర్ సమావేశం నిర్వహించారు. ఆయా విభాగాల సెక్రటరీ ల పరిధి, చేయాల్సిన పనుల వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మీకు కేటాయించిన విధులను బాధ్యతతో సక్రమంగా నిర్వహించాలని అన్నారు. అన్ని విభాగాల సెక్రటరీ లు కలసి మెలసి విధులు నిర్వహించాలని, ఇది తనది కాదు అంటూ నిర్లక్ష్యం విహించారాదని అన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సచివాలయ సిబ్బంది ప్రతి రోజు ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని అన్నారు. ప్రతి రోజూ ఇంటింటికీ వాహనాలు వెల్లి చెత్త సేకరణ జరిగేలా శానిటరీ సెక్రీటరీలు పర్యవేక్షించాలన్నారు. వీధుల్లో, రోడ్ల పైన ఎక్కడా చెత్త వేయక ుండా, పరిసరాలు శుభ్రంగా ఉండేలా కిందిస్థాయి సిబ్బంది సమన్వయం చేసుకుని శుభ్రం చేయించాలని అన్నారు. టౌన్ ప్లానింగ్ విభాగపు అధికారులు, సిబ్బంది నగరంలో ఎక్కడా భవన నిర్మాణ వ్యర్థాలు లేకుండా చూడాలని, అనధికారిక నిర్మాణాలు, ఫ్లెక్సీలు, హోర్డిం గులు లేకుండా చూడాలని అన్నారు. భవన నిర్మాణాలకు అన్ని అనుమతులు నిర్దిష్ట సమయంలో అందజే యాలని అన్నారు. నగరంలో డ్రెయిన్లు, ప్రజలకు అవసరమైన రోడ్లు, గుంతలు లేకుండా చేయడం, నిర్దిష్ట సమయంలో ప్రతి ఒక్కరికీ నీరు అందేలా ఆమెనిటి సెక్రటరీ లు చూడాలని అన్నారు. హెల్త్ సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి వారి ఆరోగ్య క్షేమాలు తెలుసు కొని వారికి కావాల్సిన సదుపాయాలు కల్పించాలన్నారు. మన హెల్త్ క్లినిక్స్‌లో అన్ని వైద్య సదుపాయాలు అందేలా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆయా సెక్రటరీలకు ఇచ్చిన విధుల మేరకు కింది స్థాయి సిబ్బంది, ఉన్నతాధికారులతో సమన్వయం చేసుకుని ప్రజలకు ఇబ్బందులు లేకుండా పనులు చక్కబెట్టాలి అన్నారు. ఏదో వచ్చా మా, వెళ్ళామా అని కాకుండా చిత్తశుద్ధి తో విధులు నిర్వహించి ప్రజా సమస్యలు పరిష్కరించాలని పిలుపునిచ్చారు. విధి నిర్వహ ణలో రాజీ లేకుండా వ్యవహరించాలని అన్నారు. నగర శుభ్రత, ప్రజా సంక్షేమమే మన ధ్యేయమని, మనం ముందడుగు వేస్తే ప్రజలు కూడా మన వెంట నడుస్తారని ఆదిశగా అందరూ అధికా రులు కృషి చేయాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులకు పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డెప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, మునిసిపల్ ఇంజినీర్ వెంకట్రామిరెడ్డి, డి. ఈ.లు విజయ కుమార్ రెడ్డి, సంజయ్ కుమార్, నరేంద్ర, మహేష్, శ్రావణి, రాజు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్, యువ అన్వేష్ రెడ్డి, డి.సి.పి. శ్రీనివా సులు రెడ్డి, ఏసిపి బాల సుబ్రమణ్యం, మేనేజర్ చిట్టిబాబు, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి తదితరులు పాల్గొన్నారు.

రాంనగర్ కాలనీకి మౌలిక వసతులు కల్పిస్తాం

- మున్సిపల్ కమిషనర్ నరసింహ ప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని ఎన్ ఎస్ పేట రాంనగర్ కాలనీలో మౌలిక వసతులు లేవని కాలనీవాసులు మున్సిపల్ కమిషనర్ నరసింహ ప్రసాద్ రెడ్డికి గతంలో విన్నవించుకోవడంతో సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ కమిషనర్ నరసింహ ప్రసాద్ రెడ్డి గురువారం రోజున రాంనగర్ కాలనీలో పర్యటించడం జరిగింది ఆయన ప్రజలతో మమేకముందు ప్రజా సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. అక్కడ త్రాగునీరు మురుగునీటి కాలువలు రోడ్లు విద్యుత్ దీపాల కొరత ఉన్నట్లు గుర్తించామన్నారు త్రాగునీరు ఇవ్వడానికి పైప్ లైన్ వేయటం కొరకు ప్రైవేట్ స్థలంలో వేయవలసి ఉండడంతో వారిని మాట్లాడటం జరిగిందని వెంటనే ఏర్పాటు చేసి త్రాగునీరు అందిస్తామన్నారు అంతేగాక వెంటనే మురుగునీటి కాలువలు ఏర్పాటు చేయడంతో పాటు విద్యుత్ దీపాలు కూడా ఏర్పాటు చేస్తామన్నారు ప్రజలకు మౌలికోస్థితులు కల్పన కొరకు ఎలాంటి నిధులు కొరత లేదన్నారు వెంటనే పనులు ప్రారంభిస్తామన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు టిడిపి నాయకులు సద్దాం హుస్సేన్ సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

బయోడీజిల్ అక్రమ విక్రయాలపై ప్రశ్నించిన తిరుపతి ఎంపీ



విశాలాంధ్ర - తిరుపతి సిటీ: అనధికార బయో డీజిల్ విక్రయాలపై తిరుపతి ఎంపీ గురుమూర్తి గురువారం పార్లమెంట్‌లో తన గళం వినిపించారు. దేశంలో పెట్రోలియం, పేలుడు పదార్థాల భద్రతా సంస్థ నిబంధనలు పాటించకుండా జరుగుతున్న అనధికార బయోడీజిల్ విక్రయాల గురించి ప్రభుత్వానికి తెలియదా అంటూ ప్రశ్నించారు. బయోడీజిల్ అమ్మకాలను విస్తృతంగా కవర్ చేయలేదనేది నిజమా? కాదా? అని కేంద్రానికి ప్రశ్నలు సంధించారు. బయోడీజిల్ అమ్మకాలను మెరుగుపరిచేందుకు తీసుకొంటున్న చర్యలను వివరించాలని కోరారు. ఎంపీ ప్రశ్నకు కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల శాఖా సహాయ మంత్రి సురేష్ గోపి సమాధానం ఇస్తూ దేశంలో బయోడీజిల్ పేరుతో అనధికారికంగా బయోడీజిల్‌ను విక్రయించడం, పెట్రోలియం ఉత్పత్తులను అక్రమంగా విక్రయిస్తున్నట్లు ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు ఫిర్యాదులు అందుతున్నాయని ఆయన అన్నారు. ప్రభుత్వం ఇప్పటికే రవాణా ప్రయోజనాల కోసం 'హై-స్పీడ్ డీజిల్‌తో కలపడం కోసం బయోడీజిల్ అమ్మకానికి మార్గదర్శకాలు-2019' జారీ చేసినట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వాలకు ఆ అధికారం ఈ మార్గదర్శకాలు బయోడీజిల్ విక్రయాలను నియంత్రణలో ఉంచుతాయని, బయోడీజిల్‌ను విక్రయించే రిటైల్ అవుట్‌లెట్‌లను క్రమం తప్పకుండా తనిఖీ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు అధికారం ఉంటుందని సహాయ మంత్రి సురేష్ గోపి అన్నారు. ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపెనీలకు కూడా అనధికారకంగా, అక్రమ బయోడీజిల్ తయారీ ప్లాంట్లు, నిల్వ, పంపిణీ యూనిట్లు, రిటైల్ అవుట్‌లెట్‌లను తనిఖీ చేయడంతో పాటుగా స్వాధీనం చేసుకోవడానికి అధికారం ఉంటుందని అన్నారు. అంతే కాకుండా బయోడీజిల్ అక్రమ విక్రయాలపై ప్రభుత్వ నిబం ధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని సలహా ఇస్తూ పెట్రోలియం మంత్రిత్వ శాఖ నుంచి అన్ని రాష్ట్రాలకు లేఖలు రాసినట్లు చెప్పారు. దేశంలో బయోడీ జిల్ పేరుతో విక్రయించబడుతున్న అక్రమ పెట్రో లియం ఉత్పత్తులను విక్రయించకుండా నిరోధించడానికి చమురు మార్కెటింగ్ కంపెనీల అధికారుల తోపాటుగా రాష్ట్ర ప్రభుత్వాలు అనేక తనిఖీలు, దాడులు నిర్వహించాయని మంత్రి వెల్లడించారు.

వెంకయ్యనాయుడుకు ముక్కంటి ప్రసాదాలు

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: మాజీ ఉపరాష్ట్రపతి, పద్మ విభూషణ్ అవార్డు గ్రహీత ముప్పారపు వెంకయ్యనాయుడుకు రేణిగుంట విమానాశ్రయంలో గురువారం బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తీశ్వరస్వామి తీర్థ ప్రసాదాలు అందజేశారు. తిరుపతి పర్యటన కోసం విచ్చేసిన వెంకయ్యనాయుడుకు కోలా ఆనంద్ స్వాగతం పలికి ముక్కంటీ శేష వస్త్రంతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి మేళాగారం సుబ్రహ్మణ్యం రెడ్డి, మాజీ రైల్వే బోర్డు మెంబరు అబ్బూరి పుల్లయ్య నాయుడు, యువమోర్చా జిల్లా కార్యదర్శి సజ్జల హరీష్, పట్టణ యువమోర్చా అధ్యక్షులు తానికొండ్ల భరత్ కుమార్ నాయుడు, ప్రధాన కార్యదర్శి ఆర్. హరీష్ రెడ్డి, అబ్బూరి శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

బాబు ముఖ్యమంత్రి కావాలని శ్రీవారికి కాలినడకన మొక్కులు చెల్లించు కుంటున్న 58 మంది బెంగుళూరు ఆంధ్రులు

విశాలాంధ్ర - చంద్రగిరి: ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో భాగంగా నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాలని అప్పుడే ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని బెంగుళూరు చిక్కల్ సంద్ర అబ్బయ్య నాయుడు స్టూడియోలో స్థిరపడిన ఆంధ్రులు తిరుమలకు కాలినడకన చేరుకుని దర్శనం చేసుకుంటామని మొక్కుకున్నారు. ఆంధ్ర రాష్ట్రంలో అత్యధిక సీట్లు సాధించి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేయడంతో మొక్కులు చెల్లించుకునేందుకు కాలినడకన బెంగళూరు చిక్కల్ సంద్ర అబ్బయ్య నాయుడు స్టూడియోలో స్థిరపడిన 58 మంది ఆంధ్రులు శుక్రవారం బయలు దేరారు. ఏడు రోజులుగా వీరి ప్రయాణం కొనసాగుతూ ఉంది. గురువారం చంద్రగిరి మండలం మామండూరు సమీపంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పాదచారులతో కలిసి మాట్లాడారు. పాదచారులు ఎమ్మెల్యేతో ఫోటోలు దిగారు. నడక మార్గంలో గాని, తిరుమల కొండపై గానీ ఏటువంటి అవసరం ఉన్న ఫోను చేయగలరని పాదచారులకు ఎమ్మెల్యే తెలిపారు.

18ఎర్రచందనం దుంగలు స్వాధీనం : ఒకరి అరెస్టు

విశాలాంధ్ర - తిరుపతి : అన్నమయ్య జిల్లా సానిపాయ అటవీ ప్రాంతంలో 18ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్న ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్సు పోలీసులు, ఒక తమిళ స్మగ్లర్‌ను అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్సు ఇన్చార్జి, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బ రాయుడు ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ. శ్రీనివాస్ అధ్వర్యంలో డీఎస్పీ చెంచుబాబు సూచనల మేరకు ఆర్ఎస్ఐ వై విశ్వనాథ్ గురువారం సానిపాయ బేస్ క్యాంపు నుంచి కూంబింగ్ కు వెళ్లారు. వీరు గుర్రపుబాట వైపు ఉన్న వీరబల్లి అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టారు. రాజంపేట వీరబల్లి ఫారెస్టు బీటు పరిధిలో మాదిరెడ్డి గారి పల్లి సమీపంలో కొంతమంది వ్యక్తులు దుంగలను మోసుకుని వెళుతూ కనిపించారు. వీరిని చుట్టుముట్టే ప్రయత్నం చేయగా, టాస్క్ ఫోర్స్ పోలీసులను గమనించి దుంగలను పడేసి చెట్ల పొదల మధ్య పారిపోయారు. అయితే ఒక వ్యక్తిని పట్టుకోగలిగారు. అతనిని తమిళనాడు, తిరువన్నామలై జిల్లా జమునామత్తూరు తాలూ కాకు చెందిన దొరైస్వామి (47)గా గుర్తించారు. ఆ ప్రాంతంలో పడిఉన్న 18ఎర్రచందనం దుం గలు స్వాధీనం చేసుకున్నారు. మరో నలుగురి కోసం గాలిస్తున్నారు. పట్టుబడిన వ్యక్తితో పాటు దుంగలను తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ కు తరలించారు. సీఐ జీ. శ్రీనివాసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.